# స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.22-06-2017 గురువారం సాయంత్రం గం.04.30 ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ i/c.,
విజయవాడ, తేది: 16-06-2017. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/145-ది.19-05-2017న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట.

2/146- విజయవాడ నగరపాలక సంస్థ ఆధీనములోని వివిధ స్టేడియములు, స్విమ్మింగ్ పూల్స్ మరియు యితర క్రీడా ప్రాంగణముల యందు వివిధ పనులు అనగా శుభ్రపరచుట, కాపలా విధులు నిర్వర్తించుటకుగాను 10 మందితో కూడిన రాజీవ్ స్విమ్మింగ్ పూల్ సి.యం.ఇవై. గ్రూపు మరియు 12 మందితో కూడిన పండు యువజన సంఘం సి.యం.ఇవై. గ్రూప్‌లను వరుసగా 2004, 2005 సంవత్సరములలో నగరపాలక సంస్థ యు.సి.డి. విభాగము ద్వారా నియమించడమైనది. వీరికి అదనముగా మరో ఇద్దరు వర్కర్లను కాంట్రాక్టు పద్దతిపై నియమించుట జరిగినది. సదరు 24 మంది వర్కర్లు (12+10+2=24) నియామకపు తేది నుండి నగరపాలక సంస్థ క్రీడా విభాగము నందు వివిధ ప్రదేశములలో పనిచేయుచున్నారు. కాల క్రమేణా వీరిలో ఇద్దరిని క్రమశిక్షణా చర్యలలో భాగముగా తొలగించగా, మరొక ఇద్దరు మరణించడం జరిగినది. కావున, ప్రస్తుతము మొత్తము 20 మంది వర్కర్లు మాత్రమే వివిధ క్రీడా ప్రాంగణములలో పనిచేయుచున్నారు. వీరి యొక్క కాల పరిమితి మార్చి, 2017 నాటికి ముగిసినది. కావున, వీరి యొక్క కాల పరిమితిని మరొక సంవత్సర కాలము అనగా ఏప్రియల్, 2017 నుండి మార్చి, 2018 వరకు పొడిగించుటకుగాను స్థాయీ సంఘము వారిని కోరగా పైన తెలియజేసిన గ్రూప్ సభ్యులు క్రీడలలో వున్నచో సభ్యులకు సర్వీస్ టాక్స్ (సేవా పన్ను) కట్టవలసినదిగా తెలియజేయుచూ స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.47, ది.29-04-2017న తగు రిమార్కులతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించటమైనది.

ఆ విధముగా పైన తెలియపరచిన గ్రూపుల యొక్క సభ్యులు స్పోర్ట్స్ (క్రీడలు) భాగం నందు వివిధ పనులు అనగా శుభ్రపరచుట, శానిటేషన్, కాపలా విధులు నిర్వహించుచున్నారు. సదరు గ్రూపు సభ్యులు ఎవరూ క్రీడా పనులలో భాగంపంచుకోవటంలేదు. కావున, వీరి వేతనముల కొరకు మనిషి ఒక్కింటికి రూ.11,000/-ల చొప్పున 20 మందికి నెల ఒక్కింటికి రూ.2,20,000/-ల చొప్పున ఒక సంవత్సరమునకు అగు వ్యయము రూ.26,40,000/-లు ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.
(Rc.Sports-116044/2015)

3/147- విజయవాడ నగరపాలక సంస్థ వెహికల్ డిపో మెకానిక్స్ సెక్షన్ నందు కాంట్రాక్ట్ పద్ధతిపై పనిచేయుచున్న మెకానిక్స్-17, హెల్పర్స్-5, మొత్తం-22 మంది యొక్క కాల పరిమితి ది.31-03-2017వ తేదీతో ముగిసినందున, వీరిని మరియొక సంవత్సర కాలముపాటు అనగా ది.01-04-2017 నుండి ది.31-03-2018 వరకు వినియోగించుకొనుటకు టెండర్లు పిలుచుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కోరగా, వారు వారి తీర్మానము నెం.15, తేది: 06-04-2017 నందు వర్కర్లకు ది.01-04-2017 నుండి ది.30-06-2017 వరకు మాత్రమే వేతనాలు చెల్లించుటకు తీర్మానిస్తూ ది.30-06-2017లోపు ఇంజనీరింగ్ అధికారులను ఈ విషయముపై డిటైల్డ్ రిపోర్ట్ సమర్పించవలసినదిగా కోరుతూ తీర్మానించినారు.

అందుపై స్థాయీ సంఘము వారికి తెలియజేయునది ఏమనగా ప్రస్తుతము నగరపాలక సంస్థ నందు శానిటేషన్ మరియు ఇంజనీరింగ్ వాహనములన్నియూ నగరపాలక సంస్థ సొంత వాహనములనియూ, శానిటేషన్ నిమిత్తం వినియోగించు వాహనములైన డంపర్ ప్లేసర్లు, చిన్న టిప్పర్లు, ట్రాక్టర్లు, ఎయిర్‌టెక్ సీవర్ లైన్ క్లియర్ మిషన్లు, సూపర్ సక్కర్లు మరియు బిగ్ టిప్పరు వాహనములు అన్నిటిని ప్రైవేటు వారికి అవుట్ సోర్సింగ్ విధానముపై నడుపు విధానమును నిలుపుదలచేసి, అన్ని వాహనములకు విడి భాగములు తెచ్చి వెహికల్ డిపో మెకానిక్స్, హెల్పర్స్ చేతనే రిపేర్లు చేయించుట జరుగుచున్నది.

అంతేకాకుండా పూర్వము రన్నింగ్ కండీషన్‌లో ఉన్న 8 డంపర్ ప్లేసర్లు మరియు 2 బిగ్ టిప్పర్ల సంఖ్యను ప్రస్తుతము 15 డంపర్ ప్లేసర్లు మరియు 9 బిగ్ టిప్పర్లుగా పెంచడము వలన, పై చెప్పబడిన మెకానిక్స్, హెల్పర్స్ యొక్క సేవలు నిరంతరము అవసరమగుచున్నవి. ఇదే విధముగా అవసరమగు వాహనముల సంఖ్య తగ్గకుండా, వెహికల్ డిపోను సమర్ధవంతముగా నడుపుటకు, వాహనాల రిపేర్లకు కావలసిన విడి భాగములు తెప్పించి, పైన చెప్పిన మెకానిక్స్ మరియు హెల్పర్స్ ద్వారా రిపేరు పని చేయించిన యెడల ఖర్చు చాలా తక్కువ అగును మరియు ఇక్కడ అధికారుల పర్యవేక్షణలో రిపేరు చేయుటకు అవకాశము కలదు.

కావున, వెహికల్ డిపోను సమర్ధవంతముగా నడుపుటకు, పారిశుద్ధ్యము మరియు ప్రజల ఆరోగ్యం దృష్ట్యా మెకానిక్స్ మరియు హెల్పర్స్ సేవలు అవసరమై యున్నందున వీరిని మిగతా 9 నెలల కాలము అనగా ది.01-07-2017 నుండి ది.31-03-2018 వరకు వినియోగించుటకు, వేతనాలు చెల్లించుటకు అగు అంచనా వ్యయము రూ.35,91,000/-లు (అక్షరాల ముప్పై ఐదు లక్షల తొంబై ఒక్క వేల రూపాయలు మాత్రమే) నగరపాలక సంస్థ జనరల్ బడ్జెట్ నుండి మంజూరుచేసి టెండర్లు పిలుచుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచున్న ఆఫీసు వారి సూచనను చదవడమైనది.

(ఆర్.సి.వి2-107184/2017)

4/148- విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యానవన విభాగంలో పార్కులు, సెంట్రల్ డివైడర్, గ్రీన్ బెల్టులు మరియు నర్సరీలు, ట్రాఫిక్ ఐలాండ్స్ నందు పచ్చదనం నిర్వహణ కొరకు 91 మంది పర్మినెంట్ వర్కర్స్ మరియు 22 DWCUA / CMEY గ్రూపుల ద్వారా షుమారు 144 మంది వర్కర్లు విధులు నిర్వహించడం జరుగుచున్నది. సదరు వర్కర్స్ వివిధ పార్కుల నందు పాదులు చేయుట, కలుపు మొక్కలు పీకుట, 103 కంప్లైంటులను పూర్తి చేయుట, అవసరమైనచోట్ల కొమ్మలు తొలగించుట, కొత్త పార్కులను అభివృద్ధి చేయుట, నర్సరీలలో మొక్కలు పెంచుట, తోట పనులు చేయుట, ఊడ్చుట, ఆకుల చెత్త ఎత్తుట మొదలగు పనులు చేయుదురు.

ఉద్యానవన శాఖ నందు ఉన్న పర్మినెంట్ వర్కర్లు తక్కువగా ఉన్నందున పైన పేర్కొన్న పనులు నిర్వహించుటకుగాను 22 గ్రూపుల ద్వారా సుమారుగా 144 మంది వర్కర్స్ పి.ఓ.(యు.సి.డి) ద్వారా ఎస్.జె.ఎస్.వై., నిబంధనలకు అనుగుణంగా గతంలో కేటాయించబడినారు. వీరు కార్పొరేషన్ వారు పొందుపర్చిన నియమ నిబంధనలకు లోబడి అంగీకార పత్రము సమర్పించి ఆయా పనులు నిర్వహించడం జరుగుచున్నది. సదరు గ్రూపుల కాల పరిమితి ది.31-03-2017 వరకు కలదు.

సదరు వర్కర్స్ గవర్నమెంట్ వారి G.O.Ms.No.224, dt.13-10-2015 ననుసరించి కనీస వేతనము రూ.11,000/-లు చెల్లించవలసియున్నది. కావున, సదరు 22 గ్రూపుల యందు ప్రస్తుతం విధులు నిర్వహించుచున్న 144 మంది వర్కర్లకుగాను, మూడు నెలల కాలమునకుగాను అనగా ది.01-04-2017 నుండి ది.30-06-2017 వరకు షుమారుగా రూ.48 లక్షలు అంచనా వ్యయం అవసరమగును. కనీస వేతనముతోపాటుగా ఇన్సూరెన్సు (ఇ.యస్.ఐ) మరియు పి.ఎఫ్. లందు యజమాని వాటాతోసహా కలిపి చెల్లించవలసియున్నది. సదరు ఖర్చు నిమిత్తం 2017-2018 సం. బడ్జెట్ అంచనాల యందు ఎవెన్యూ మరియు తోటల నిర్వహణ పద్దు నెం.230-51-01, రూ.200 లక్షలు కేటాయించడమైనది.

కావున, సదరు 22 గ్రూపులకు చెందిన 144 మందిని మూడు నెలల కాలముపాటు అనగా ది.01-04-2017 నుండి ది.30-06-2017 వరకు కొనసాగింపు కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచనను చదవడమైనది.
(Rc.No.H1-127725/15).

5/149- విజయవాడ నగరపాలక సంస్థచే నిర్వహించబడుచున్న వివిధ పాఠశాలల్లో పనిచేయుచున్న కంటింజెంట్ సిబ్బందికి చెల్లించబడుచున్న వేతనములలో ఇ.యస్.ఐ 4.75%, ఇ.పి.ఎఫ్. 13.36% మరియు ఇన్కంట్యాక్స్ 2.24% లను వారి వేతనముల నుండి మినహాయించి అదే దామాషాలో నగరపాలక సంస్థ నిధుల నుండి మంజూరుచేసి మొత్తమును సదరు విభాగములకు చెల్లించవలసియున్నది.

<u>వివరములు</u>:

<table>
<tr><th rowspan="3">క్రమ సంఖ్య</th><th rowspan="3">పని వివరములు</th><th rowspan="3">సిబ్బంది సంఖ్య</th><th rowspan="3">నెలకు వేతనము</th><th colspan="2">వి.యం.సి. షేర్</th><th colspan="2">ఉద్యోగి జీతము నుండి మినహాయించవలసిన షేర్</th><th rowspan="2">ఇన్కం ట్యాక్స్</th><th rowspan="3">మొత్తము</th></tr>
<tr><th>E.S.I</th><th>E.P.F</th><th>E.S.I</th><th>E.P.F</th></tr>
<tr><th>4.75%</th><th>13.36%</th><th>1.75%</th><th>12%</th><th>2.24%</th></tr>
<tr><td rowspan="2">1</td><td rowspan="2">హై స్కూల్స్ నందు పనిచేయు కంటింజెంట్ సిబ్బంది</td><td>9</td><td>2600/-</td><td>1116</td><td>3186</td><td>414</td><td>2808</td><td>450</td><td>19728</td></tr>
<tr><td>13</td><td>1623/-</td><td>1001</td><td>2873</td><td>364</td><td>2535</td><td>403</td><td>17797</td></tr>
<tr><td colspan="2">మొత్తము</td><td>22</td><td></td><td>2117</td><td>6059</td><td>778</td><td>5343</td><td>853</td><td>37525</td></tr>
<tr><td rowspan="2">2</td><td rowspan="2">ఎలిమెంటరీ స్కూల్స్ నందు పనిచేయు కంటింజెంట్ సిబ్బంది</td><td>32</td><td>2600/-</td><td>3968</td><td>11328</td><td>1472</td><td>9984</td><td>1600</td><td>70144</td></tr>
<tr><td>47</td><td>1623/-</td><td>3619</td><td>10387</td><td>1316</td><td>9165</td><td>1457</td><td>64343</td></tr>
<tr><td colspan="2">మొత్తము</td><td>79</td><td></td><td>7587</td><td>21715</td><td>2788</td><td>19149</td><td>3057</td><td>134487</td></tr>
<tr><td colspan="2">సంపూర్ణ మొత్తము (1) + (2)</td><td>101</td><td>0</td><td>9704</td><td>27774</td><td>3566</td><td>24492</td><td>3910</td><td>172012</td></tr>
</table>

కావున, పై తెలుపబడిన విధముగా ది.01-04-2017 నుండి ది.31-03-2018 వరకు అగు మొత్తము రూ.20,64,144/-లు (అక్షరాల ఇరవై లక్షల అరవై నాలుగు వేల నూట నలబై నాలుగు రూపాయలు మాత్రమే) నగరపాలక సంస్థ నిధుల నుండి చెల్లించుటకు

అంచనాలు తయారుచేసి మంజూరు కొరకు స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు సమర్పించడమైనది.
(Rc.K4-134967/2016)

6/150- స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.6/312, తేది: 24-10-2016 నందు 24 మంది సెక్యూరిటీ సిబ్బందికి సంబంధించి ది.01-07-2016 నుండి ది.31-03-2017 వరకు M/s.గూర్ఖాస్ సెక్యూరిటీ సర్వీసెస్ వారిచే నిర్వహించుటకు తీర్మానించడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని వివిధ ఆస్తులు అనగా స్విమ్మింగ్ పూల్స్, ఆసుపత్రులు, ఇండోర్ మరియు అవుట్ డోర్ స్టేడియంలు మరియు కమీషనర్ గారి బంగ్లా వగైరాలను పరిరక్షించుటకుగాను సెక్యూరిటీ సిబ్బందికి టెండరు ప్రక్రియ నిర్వహించి కాంట్రాక్టర్ ద్వారా నియమించటం జరుగుచున్నది.

కమీషనర్ గారి ఉత్తర్వుల ప్రకారము E-Procurement ద్వారా టెండర్లు ఆహ్వానించుటకు ఇంజనీరింగ్ సెక్షన్ వారికి యు.ఓ. నోటు Rc.F15-123694/2016, తేది: 05-05-2017న పంపటమైనది. సదరు టెండరు ప్రక్రియ పూర్తికాని కారణముగా సెక్యూరిటీ సిబ్బందికి వేతనములు చెల్లించవలసి ఉన్నందున, M/s. గూర్ఖాస్ సెక్యూరిటీ సర్వీసెస్ వారి కాల పరిమితి ది.31-03-2017తో ముగిసినందున, పాత నియమ నిబంధనల ప్రకారము ది.01-04-2017 నుండి ది.31-07-2017 వరకు M/s.గూర్ఖాస్ సెక్యూరిటీ సర్వీసెస్ వారినే కొనసాగించుటకుగాను, టెండరు ప్రక్రియ పూర్తయిన తదుపరి M/s.గూర్ఖాస్ సెక్యూరిటీ సర్వీసెస్ వారి సేవలను రద్దుపరచి టెండరు దక్కించుకున్న కాంట్రాక్టరుచే సదరు సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేయబడునని తెలుపుతూ, ది.01-04-2017 నుండి ది.31-07-2017 వరకు 24 మంది సెక్యూరిటీ సిబ్బందికి అగు వ్యయము రూ.12,41,680/-లు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.
(Rc.F15-123694/2016)

7/151- శ్రీ కె.వి.సత్యనారాయణ, అడిషనల్ అకౌంటెంట్ వారు ది.27-02-2017న గల అర్జీ నందు తన భార్య అయిన శ్రీమతి కె.నాగమణి "Ca-Signoid Colon with brain" నిమిత్తము ఒమేగా హాస్పటల్స్ నందు ది.03-12-2016 నుండి ది.03-12-2016 వరకు వైద్యము చేయించుకున్నందున, వైద్యము నిమిత్తము ఖర్చు చేసిన మొత్తము రూ.21,776/-లను రీయింబర్స్‌మెంట్ చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరిచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, ది సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు వారి యొక్క లేఖ Rc.No.504/MR/G7/16, Dt.16-05-2017 నందు శ్రీమతి కె.నాగమణి, వైద్య ఖర్చుల క్రింద రూ.16,750/-లు శ్రీ కె.వి.సత్యనారాయణ, అడిషనల్ అకౌంటెంట్ వారికి చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 ననుసరించి సిఫార్సు చేసినారు.

కావున, ది సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.16,750/-లను (పదహారు వేల ఏడు వందల యాభై రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ కె.వి. సత్యనారాయణ, అడిషనల్ అకౌంటెంట్ వారికి చెల్లించుటకుగాను స్టాండింగ్ కమిటీ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
[Rc.C1-107589/2017, E.No.146030]

8/152 - శ్రీమతి జి.నాగమణి గారి అర్జీ నందు తన భర్తగారైన శ్రీ జి.నాగేశ్వర రావు, చనిపోయిన మీటర్ బాయ్ "CVA with right hemiparesis with left PICA territory with HTN" వైద్యము నిమిత్తము హెల్ప్ హాస్పటల్స్, విజయవాడ నందు ది.28-04-2015 నుండి ది.29-04-2015 వరకు చికిత్స తీసుకొనుచూ ది.30-04-2015వ తేదీన మరణించినారనియూ, కావున, తన భర్త వైద్యము నిమిత్తము ఖర్చు చేసిన మొత్తము రూ.39,680/-లను రీయింబర్స్‌మెంట్ చేయవలసినదిగా కోరుతూ సంబంధించిన బిల్లులను జతపరిచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, ది సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ హాస్పటల్, విజయవాడ వారు వారి యొక్క లేఖ Rc.No.1611/MR/G6/II, Dt.13-03-2017 నందు శ్రీమతి జి.నాగమణి గారి భర్త అయిన శ్రీ జి.నాగేశ్వర రావు, చనిపోయిన మీటర్ బాయ్‌కు మెడికల్ ఖర్చుల క్రింద రూ.30,680/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 ననుసరించి సిఫార్సు చేసినారు.

కావున, ది సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.30,680/-లను (ముప్పై వేల ఆరు వందల ఎనభై రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీమతి జి.నాగమణి గారి భర్త అయిన శ్రీ జి.నాగేశ్వరరావు, చనిపోయిన మీటర్ బాయ్‌కు చెల్లించుటకుగాను స్టాండింగ్ కమిటీ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

[ Rc.C2-134777/2015 ]

9/153 - శ్రీ జె.డి.వి.ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ వారు ది.29-12-2016 గల అర్జీ నందు తనకు "Master Cardiac Health Checkup" నిమిత్తము డా.రమేష్ కార్డియాక్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ నందు ది.27-08-2016 నుండి ది.27-08-2016 వరకు వైద్యము చేయించుకున్నందున వైద్యము నిమిత్తము ఖర్చు చేసిన మొత్తము రూ.2,833/-లను రీయింబర్స్‌మెంట్ చేయవలసినదిగా కోరుతూ సంబంధించిన బిల్లులను జతపరిచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, ది సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పటల్, విజయవాడ వారు వారి యొక్క లేఖ నెం.Rc.No.503/MR/G7/16, Dt.16-05-2017 నందు శ్రీ జె.డి.వి.ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ వైద్య ఖర్చుల క్రింద రూ.2,833/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 ననుసరించి సిఫార్సు చేసినారు.

కావున, ది సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.2,833/-లను (రెండు వేల ఎనిమిది వందల ముప్పై మూడు రూపాయిలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ జె.డి.వి.ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ వారికి చెల్లించుటకుగాను స్టాండింగ్ కమిటీ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

[Rc.C24-110515/2017]

10/154- ది.31-01-2017న స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన శ్రీ యమ్. జగన్ మోహన రావు, రికార్డు అసిస్టెంట్ గారికి 2015 పి.ఆర్.సి. ప్రకారము, జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారు, వారి లేఖ నెం.MC / 004706 / S.P / P-2 / 2017-18, తేది: 08-05-2017 నందు ఈ క్రింద తెలిపిన విధముగా స్వచ్ఛంద పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.17,216/-లు చొప్పున ది.01-02-2017 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.6,72,289/-లు ఒకే మొత్తముగాను,
3) శ్రీ యమ్.జగన్ మోహన రావు గారు తన భార్యగారైన శ్రీమతి యమ్.మేరి గారు జీవించి లేరని, తన పదవీ విరమణ ప్రతిపాదనలందు ధృవీకరించినందున, మరియు 25 సంవత్సరములకులోపు గల, మరియు అర్హత కలిగిన సంతానము ఎవ్వరునులేని కారణముగా, కుటుంబ పింఛనును మంజూరు చేయుటకు అవకాశము లేదు (వీలు లేదు).

కావున, సదరు స్వచ్ఛంద పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ యమ్.జగన్ మోహన రావు, రికార్డు అసిస్టెంట్ గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ, స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C11-104504/2017) (E.No.143079/2017)

11/155- ది.30-06-2017న వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేయుచున్న శ్రీ బి.సాంబశివ రావు, గ్రేడ్-1, ఎలక్ట్రీషియన్ గారికి 2015 పి.ఆర్.సి. ప్రకారము జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/195/S.P./P.2/2017-18, Dt.11-05-2017 నందు ఈ దిగువ తెల్పిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు:

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.26,975/-లు చొప్పున, ది.01-07-2017 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.8,00,000/-లు ఒకే మొత్తముగాను,
3) అసాధారణ కుటుంబ పింఛను నెలకు రూ.26,975/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 5 సంవత్సరముల తరువాత, లేదా ది.30-06-2022 వరకు, ఇందు ఏది ముందయితే అప్పటి వరకు, ఆ తదుపరి సాధారణ కుటుంబ పింఛను ది.01-07-2022 నుండి నెలకు రూ.16,185/-లు చొప్పున శ్రీ బి.సాంబశివ రావు, గ్రేడ్-1, ఎలక్ట్రీషియన్ గారి భార్య అయిన శ్రీమతి యస్. పూర్ణశ్రీ గారికి చెల్లించబడును. వీరు ప్రభుత్వ ఉద్యోగి, జిల్లా పరిషత్ స్కూలు నందు తెలుగు పండిట్‌గా పనిచేసి, పదవీ విరమణ పొందియున్నారని, తన పింఛను ప్రతిపాదనలలో శ్రీ బి.సాంబశివ రావు గారు తెలిపిన కారణముగా శ్రీమతి యస్. పూర్ణశ్రీ గారికి పింఛను చెల్లించవలసిన సందర్భము ఏర్పడినప్పుడు, **<u>కరువు భత్యము (D.R.) చెల్లించబడదు.</u>**

కావున, సదరు పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ బి. సాంబశివ రావు, గ్రేడ్-1 ఎలక్ట్రీషియన్ గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ, స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.C11-104318/2017) (E.No.156231/2017)

12/156- ది.30-06-2017న వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేయుచున్న శ్రీమతి బజారు అమ్మగారు, రోడ్డు గ్యాంగ్ మజ్దూర్, కోడ్ నెం.5350 గారికి 2015 పి.ఆర్.సి. ప్రకారము జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/004663/S.P./P.2/2016-17, Dt.26-10-2016 నందు ఈ దిగువ తెల్పిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు:

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.10,571/-లు చొప్పున ది.01-07-2017 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.4,12,820/-లు ఒకే మొత్తముగాను,
3) శ్రీమతి బజారు అమ్మగారు, వారి భర్త అయిన శ్రీ బజారు మల్లేశ్వర రావు నగరపాలక సంస్థలో అటెండరుగా పనిచేయుచూ మరణించిన కారణముగా కారుణ్య నియామకము క్రింద రోడ్డు గ్యాంగ్ మజ్దూరుగా ఉద్యోగమును పొందినట్లు సర్వీసు రిజిస్టరు నందు ధృవీకరించినందున, మరియు 25 సంవత్సరములలోపు గల సంతానము ఎవ్వరూ లేనందున, కుటుంబ పింఛను చెల్లించుటకు (మంజూరు చేయుటకు) అర్హత లేదు.

కావున, సదరు పదవీ విరమణ పింఛను లాభములను శ్రీమతి బజారు అమ్మగారు, రోడ్డు గ్యాంగ్ మజ్దూర్ గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ, స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.C11-115535/2017) (E.No.158714/2017)

13/157- ది.30-04-2017న వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీ MD.అక్బర్, వర్క్ ఇన్స్పెక్టరు, కోడ్ నెం.3764 గారికి 2015 పి.ఆర్.సి. ప్రకారము జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA. No.MC / 004718 / S.P. / P.2 / 2017-18, Dt.25-05-2017 నందు ఈ దిగువ తెల్పిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు:

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.22,435/-లు చొప్పున ది.01-05-2017 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.8,00,000/-లు ఒకే మొత్తముగాను,

3) కుటుంబ పింఛనును మంజూరు చేయవలసిన సందర్భము ఏర్పడినప్పుడు, అసాధారణ కుటుంబ పింఛను నెలకు రూ.22,435/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 5 సంవత్సరముల తరువాత, లేదా ది.14-04-2022 వరకు, ఇందు ఏది ముందయితే అప్పటి వరకు, ఆ తదుపరి సాధారణ కుటుంబ పింఛను ది.15-04-2022 నుండి నెలకు రూ.13,461/-లు చొప్పున శ్రీ MD. అక్బర్, రిటైర్డు వర్క్ ఇన్‌స్పెక్టరు గారి భార్య అయిన శ్రీమతి హజరా బీబీకు చెల్లించబడును.

కావున, సదరు పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ MD. అక్బర్, రిటైర్డు వర్క్ ఇన్‌స్పెక్టరు గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ, స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.C11-105849/2017) (E.No.157517/2017)

14/158 - G.O.Ms.No.191 MA&UD (D1 Department), dt.31-8-2015 ప్రకారం ది.30-06-2016న 60 సంవత్సరముల వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీ డి. రాజేంద్రప్రసాద్, ఎలక్ట్రీషియన్ గారికి G.O.Ms.No.51, dt.8-5-2015గా గల 2015 PRC ప్రకారం జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/004369/SP/P-2/2017-18, dt.25-05-2017 నందు ఈ దిగువ తెలిపిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.29,945/-లు చొప్పున ది.01-07-2016 నుండి,

2) పదవీ విరమణ పారితోషికము రూ.8,00,000/-లు ఒకే మొత్తముగాను,

3) అసాధారణ కుటుంబ పింఛను నెలకు రూ.29,945/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 5 సంవత్సరముల తరువాత లేదా ది.05-06-2021 వరకు, ఏది ముందైతే అప్పటి వరకు, అ తదుపరి సాధారణ కుటుంబ పింఛను ది.06-06-2021 నుండి నెలకు రూ.17,967/-లు చొప్పున శ్రీ డి.రాజేంద్రప్రసాద్, ఎలక్ట్రీషియన్ గారి భార్య అయిన శ్రీమతి డి.పద్మావతి కు చెల్లించబడును.

4) గతములో శ్రీ డి.రాజేంద్రప్రసాద్, ఎలక్ట్రీషియన్ గారు ది.30-06-2014న అప్పటివరకు అమలులో ఉన్న 58 సంవత్సరాల వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసినారు. వారికి పదవీ విరమణ అనంతరము జిల్లా ఆడిట్ అధికారి గారి లేఖ నెం.SA.No.MC/ 004369/P-2/2016-17, Dt.12-09-2014 మరియు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.110, తేది: 24-10-2014ల ప్రకారము నెలవారీ పింఛనును సెప్టెంబరు, 2014 నుండి ఆగష్టు, 2015 వరకు 12 నెలలకు చెల్లించబడిన పింఛను మొత్తము రూ.3,31,905/-లు మరియు చెల్లించబడిన D.A.(DR) అరియరు రూ.4,045/-లు వెరశి చెల్లించబడిన మొత్తము రూ.3,35,950/-లు మాత్రమే, మరి ఏ ఇతర పింఛను లాభములను అనగా గ్రాట్యూటీ వగైరాలను చెల్లించబడలేదు.

5) ప్రభుత్వం వారు G.O.Ms.No.191 MA&UD (D1 Department), dt.31-8-2015న ఉద్యోగి పదవీ విరమణ వయో పరిమితిని 58 సంవత్సరాల నుండి 60 సంవత్సరముల వయో పరిమితికి పెంపుదల చేసిన కారణముగా, శ్రీ డి.రాజేంద్రప్రసాద్, ఎలక్ట్రీషియన్ గారు ది.01-09-2015న తిరిగి విధులలోకి Rc.C5-142194/2015, dt.03-10-2015 మరియు Rc.CE-114426/2015, dt.06-10-2015గా గల ఉత్తర్వుల ద్వారా అనుమతించబడినారు. **వారికి 01-సెప్టెంబరు-2015 నుండి పింఛను చెల్లింపును నిలుపుదల చేయటమైనది.**

6) ప్రభుత్వము వారిచే జారీ చేయబడిన Memo.No.146561/D1/2016, తేది: 04-07-2016 ప్రకారము 58 సంవత్సరాల వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన మరుసటి తేది నుండి ది.31-08-2015 వరకు గల పిరియడ్‌కు, వారికి అర్హత గల శెలవుగా మంజూరు చేయబడినది. బిల్లు నెం.8922/3/2017, తేది: 20-03-2017. కావున, **ఏక కాలములో ఒకే వ్యక్తికి జీతము మరియు పదవీ విరమణ పింఛను లాభములను చెల్లించబడవు**. కావున, ప్రభుత్వ నిబంధనల మేరకు వారికి 58 సం.ల వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసినందున, చెల్లించబడిన పింఛను

లాభములను, **<u>60 సంవత్సరముల వయో పరిమితి కారణముగా</u>** పదవీ విరమణ చేసిన సందర్భంగా మంజూరు చేయబడు లాభముల నుండి **మినహాయింపు చెయ్యబడును.**

కావున, సదరు పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ డి. రాజేంద్రప్రసాద్, రిటైర్డు ఎలక్ట్రీషియన్ గారికి మంజూరు చేయుటకుగాను, అనుమతి కోరుచూ, స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.(Rc.C11-105585/2017) (E.No.157573/17)

15/159 - G.O.Ms.No.191 MA&UD (D1 Department), dt.31-8-2015 ప్రకారం ది.31-05-2017న 60 సంవత్సరముల వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీ యన్.సోమేశ్వర రావు, వర్కు ఇన్స్పెక్టర్ గారికి G.O.Ms.No.51, dt.8-5-2015గా గల 2015 PRC ప్రకారం జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/004368/SP/P-2/2015-16, dt.25-05-2017 నందు ఈ దిగువ తెలిపిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.22,435/-లు చొప్పున ది.01-06-2017 నుండి,

2) పదవీ విరమణ పారితోషికము రూ.8,00,000/-లు ఒకే మొత్తముగాను,

3) కుటుంబ పింఛను మంజూరు చేయవలసిన సందర్భము ఏర్పడినప్పుడు అసాధారణ కుటుంబ పింఛను నెలకు రూ.22,435/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 5 సంవత్సరముల తరువాత లేదా ది.22-05-2022 వరకు, ఏది ముందైతే అప్పటి వరకు, అ తదుపరి సాధారణ కుటుంబ పింఛను ది.23-05-2022 నుండి నెలకు రూ.13,461/-లు చొప్పున శ్రీ యన్.సోమేశ్వర రావు, వర్కు ఇన్స్పెక్టరు గారి భార్య అయిన శ్రీమతి యన్.వరలక్ష్మి కు చెల్లించబడును.

4) గతములో శ్రీ యన్.సోమేశ్వర రావు, వర్కు ఇన్స్పెక్టరు గారు ది.31-05-2015న అప్పటివరకు అమలులో ఉన్న 58 సంవత్సరాల వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసినారు. వారికి పదవీ విరమణ అనంతరము జిల్లా ఆడిట్ అధికారి గారి లేఖ నెం.SA.No.MC/ 004468/SP/P-2/2015-16, Dt.06-05-2015 మరియు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.31/93, తేది: 23-05-2015ల ప్రకారము నెలవారీ పింఛనును మే, 2015 నుండి ఆగష్టు, 2015 వరకు 4 నెలలకు చెల్లించబడిన పింఛను మొత్తము రూ.59,595/-లు మాత్రమే. <u>మరియేయితర పింఛను లాభములను అనగా గ్రాట్యూటీ వగైరాలను చెల్లించబడలేదు.</u>

5) ప్రభుత్వం వారు G.O.Ms.No.191 MA&UD (D1 Department), dt.31-8-2015న ఉద్యోగి పదవీ విరమణ వయో పరిమితిని 58 సంవత్సరాల నుండి 60 సంవత్సరముల వయో పరిమితికి పెంపుదల చేసిన కారణముగా, శ్రీ యన్.సోమేశ్వర రావు, వర్కు ఇన్స్పెక్టరు గారు ది.01-09-2015న తిరిగి విధులలోకి Rc.C5-142194/2015, dt.03-10-2015, మరియు Rc.CE-114426/2015, dt.06-10-2015గా గల ఉత్తర్వుల ద్వారా అనుమతించబడినారు. **<u>వారికి 01 - సెప్టెంబరు-2015 నుండి పింఛను చెల్లింపును నిలుపుదల చేయటమైనది.</u>**

6) ప్రభుత్వము వారిచే జారీ చేయబడిన Memo.No.146561/D1/2016, తేది: 04-07-2016 ప్రకారము 58 సంవత్సరాల వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన మరుసటి తేది నుండి ది.31-08-2015 వరకు గల పిరియడ్‌కు, వారికి అర్హత గల శెలవుగా మంజూరు చేయబడినది. బిల్లు నెం.7033/1/2017, తేది: 10-01-2017. కావున, **<u>ఏక కాలములో ఒకే వ్యక్తికి ఒకే పదవికి సంబంధించిన జీతము మరియు పదవీ విరమణ పింఛను లాభములను చెల్లించబడవు</u>**. కావున, ప్రభుత్వ నిబంధనల మేరకు వారికి 58 సం.ల వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసినందున, చెల్లించబడిన పింఛను లాభములను, **<u>60 సంవత్సరముల వయో పరిమితి కారణముగా</u>** పదవీ విరమణ చేసిన సందర్భంగా మంజూరు చేయబడు లాభముల నుండి **మినహాయింపు చెయ్యబడును.**

కావున, పై తెల్పిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ యన్. సోమేశ్వర రావు, రిటైర్డు వర్కు ఇన్స్పెక్టరు గారికి మంజూరు చేయుటకుగాను, అనుమతి కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.C11-117910/2015) (E.No.158286/2017)

16/160 - G.O.Ms. No.191 MA&UD (D1 Department), dt.31-8-2015 ప్రకారం, ది.30-04-2017న 60 సంవత్సరముల వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీ యు. శివయ్య, వర్కు ఇన్స్పెక్టర్ గారికి G.O.Ms.No.51, dt.8-5-2015గా గల 2015 PRC ప్రకారము, జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/004366/SP/P-2/2017-18, dt.25-05-2017 నందు ఈ దిగువ తెలిపిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.23,030/-లు చొప్పున ది.01-05-2017 నుండి,

2) పదవీ విరమణ పారితోషికము రూ.8,00,000/-లు ఒకే మొత్తముగాను,

3) కుటుంబ పింఛను మంజూరు చేయవలసిన సందర్భము ఏర్పడినప్పుడు అసాధారణ కుటుంబ పింఛను నెలకు రూ.23,030/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 5 సంవత్సరముల తరువాత లేదా ది.07-04-2022 వరకు, ఏది ముందైతే అప్పటి వరకు, అ తదుపరి సాధారణ కుటుంబ పింఛను ది.08-04-2022 నుండి నెలకు రూ.13,818/-లు చొప్పున శ్రీ యు. శివయ్య, వర్కు ఇన్స్పెక్టరు గారి భార్య అయిన శ్రీమతి యు.అన్నపూర్ణాదేవి కు చెల్లించబడును.

4) గతములో శ్రీ యు. శివయ్య, వర్కు ఇన్స్పెక్టరు గారు ది.30-04-2015న అప్పటివరకు అమలులో ఉన్న 58 సంవత్సరాల వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసినారు. వారికి పదవీ విరమణ అనంతరము జిల్లా ఆడిట్ అధికారి గారి లేఖ నెం.SA.No.MC/ 004466/578/SP/P-2/2015-16, Dt.27-04-2015 మరియు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.19/81, తేది: 23-05-2015ల ప్రకారము నెలవారీ పింఛనును మే, 2015 నుండి ఆగష్టు, 2015 వరకు 4 నెలలకు చెల్లించబడిన పింఛను మొత్తము రూ.81,692/-లు మాత్రమే. మరియే యితర పింఛను లాభములను అనగా గ్రాట్యూటీ వగైరాలను చెల్లించబడలేదు.

5) ప్రభుత్వం వారు G.O.Ms.No.191 MA&UD (D1 Department), dt.31-8-2015న ఉద్యోగి పదవీ విరమణ వయో పరిమితిని 58 సంవత్సరాల నుండి 60 సంవత్సరముల వయో పరిమితికి పెంపుదల చేసిన కారణముగా, శ్రీ యు. శివయ్య, వర్కు ఇన్స్పెక్టరు గారు ది.01-09-2015న తిరిగి విధులలోకి Rc.C5-142194/2015, dt.03-10-2015, మరియు Rc.CE-114426/2015, dt.06-10-2015గా గల ఉత్తర్వుల ద్వారా అనుమతించబడినారు. **వారికి 01 - సెప్టెంబరు-2015 నుండి పింఛను చెల్లింపును నిలుపుదల చేయటమైనది.**

6) ప్రభుత్వము వారిచే జారీ చేయబడిన Memo.No.146561/D1/2016, తేది: 04-07-2016 ప్రకారము 58 సంవత్సరాల వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన మరుసటి తేది నుండి ది.31-08-2015 వరకు గల పిరియడ్‌కు, వారికి అర్హత గల శెలవుగా మంజూరు చేయబడినది. బిల్లు నెం.70112/1/2017, తేది: 10-01-2017. కావున, **ఏక కాలములో ఒకే వ్యక్తికి ఒకే పదవికి సంబంధించిన జీతము మరియు పదవీ విరమణ పింఛను లాభములను చెల్లించబడవు**. కావున, ప్రభుత్వ నిబంధనల మేరకు వారికి 58 సం.ల వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసినందున, చెల్లించబడిన పింఛను లాభములను, **60 సంవత్సరముల వయో పరిమితి కారణముగా** పదవీ విరమణ చేసిన సందర్భంగా మంజూరు చేయబడు లాభముల నుండి **మినహాయింపు చెయ్యబడును.**

కావున, పై తెల్పిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ యు. శివయ్య, రిటైర్డు వర్కు ఇన్స్పెక్టరు గారికి మంజూరు చేయుటకుగాను, అనుమతి కోరుచూ, స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.C11-113869/2015) (E.No.158214/2017)

17/161- ది.31-07-2014న వయో పరిమితి కారణంగా పదవీ విరమణ చేసి, పి.పి.ఓ. నెం.3144 ద్వారా పింఛనును పొందుచున్న, శ్రీ బి.జయరాజ్, ఆఫీసు సబార్డినేట్ గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారు వారి లేఖ నెం.SA.No.MC/004342/SP/P-2/2017-18, dt.8-5-2017 నందు ఈ దిగువ తెలిపిన విధముగా 2015 PRC ప్రకారం సవరించిన పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు:

1) (A) ప్రస్తుతము 2015 PRC ప్రకారం సవరించిన పదవీ విరమణ పింఛను నెలకు రూ.13,205/-లు చొప్పున పింఛనుదారుకు 2015 P.R.C. నిబంధనల మేరకు ది.01-02-2015 నుండి ("C" లో తెలిపిన విధముగా) మరియు పదవీ విరమణ పారితోషికము రూ.4,74,582/-లు ("D" లో తెలిపిన విధముగా) చెల్లించబడును.

(B) గతంలో జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/004342/779/SP/P-2/2014-15, తేది: 11-08-2014 ప్రకారం మరియు స్థాయీ సంఘం వారి తీర్మానం నెం.73, తేది: 19-09-2014 ప్రకారం పదవీ విరమణ పింఛను నెలకు రూ.6,235/-లు చొప్పున, పింఛనుదారుకు ది.01-08-2014 నుండి మరియు పదవీ విరమణ పారితోషికం రూ.3,53,728/-లు మంజూరు చేయబడినది.

(C)

| | | |
|---|---|---|
| ప్రస్తుతం ఆథరైజ్ చేయబడిన రివైజ్డ్ పదవీ విరమణ పింఛను | - | రూ.13,205/-లు |
| గతంలో ఆథరైజ్ చేయబడిన పదవీ విరమణ పింఛను | - | రూ. 6,235/- లు |
| ఇంకనూ చెల్లించవలసిన వ్యత్యాసము | - | రూ. 6,970/- లు |

(D)

| | | |
|---|---|---|
| ప్రస్తుతం ఆథరైజ్ చేయబడిన పదవీ విరమణ పారితోషికము | - | రూ.4,74,582/-లు |
| గతంలో ఆథరైజ్ చేయబడిన పదవీ విరమణ పారితోషికము | - | రూ.3,53,728/- లు |
| ఇంకనూ చెల్లించవలసిన వ్యత్యాసము | - | రూ.1,20,854/- లు |

2) కుటుంబ పింఛను మంజూరు చేయవలసిన సందర్భము ఏర్పడినప్పుడు:- 2015 P.R.C. ప్రకారం సవరించిన అసాధారణ కుటుంబ పింఛను నెలకు రూ.13,205/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 5 సంవత్సరముల తరువాత లేదా ది.14-7-2019 వరకు, ఇందు ఏది ముందైతే అప్పటి వరకు, ఆ తదుపరి సాధారణ కుటుంబ పింఛను ది.15-07-2019 నుండి నెలకు రూ.9,174/-లు చొప్పున చెల్లించబడును.

కావున, సదరు 2015 PRC ప్రకారం సవరించిన పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ బి.జయరాజ్, రిటైర్డ్ ఆఫీస్ సబార్డినేట్ గారికి మంజూరు చేయుటకుగాను, అనుమతి కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవట్మైనది.
(Rc.C11-114833/2017), (E.No.156445/2017), (-1-)

18/162- ది.31-07-2014న వయో పరిమితి కారణంగా పదవీ విరమణ చేసి, PPO No.3144 ద్వారా పింఛనును పొందుచున్న శ్రీ బి.జయరాజ్, ఆఫీస్ సబార్డినేట్ గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారు, వారి లేఖ నెం.SA.No.MC/004342/SP/P-2/2017-18, తేది: 08-05-2017 నందు ఈ దిగువ తెలిపిన విధముగా 2015 PRC ప్రకారం సవరించిన కమ్యూటేషన్ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) (A) ప్రస్తుతం 2015 PRC ప్రకారం సవరించిన కమ్యూటేషన్ వాల్యూ రూ.5,19,369/-లు ఒకే మొత్తముగాను ("C" లో తెలిపిన విధముగా) చెల్లించబడును.

(B) గతంలో జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్ మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.328/P-2/2015-16, తేది: 12-05-2015 మరియు స్థాయీ సంఘం వారి తీర్మానం నెం.24/117, తేది: 04-07-2015 ప్రకారం కమ్యూటేషన్ వాల్యూ రూ.2,45,139/-లు మంజూరు చేయబడినది.

(C) ప్రస్తుతం ఆథరైజ్ చేయబడిన కమ్యూటేషన్ వాల్యూ రూ.5,19,369/- లు
గతంలో మంజూరు చేయబడిన కమ్యూటేషన్ వాల్యూ రూ.2,45,230/- లు
ఇంకనూ చెల్లించవలసిన వ్యత్యాసము రూ.2,74,139/- లు

2) కమ్యూటేషన్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గానీ లేదా కమ్యూటేషన్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గానీ, ఇందు ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.13,205/-లు నుండి రూ.5,282/-లు మినహాయింపుచేసి, మిగిలిన రూ.7,923/-లు చెల్లించవచ్చును.

కావున, సదరు 2015 PRC ప్రకారం సవరించిన కమ్యూటేషన్ పింఛను లాభములను శ్రీ బి. జయరాజ్, రిటైర్డు ఆఫీస్ సబార్డినేట్ గారికి మంజూరు చేయుటకుగాను, అనుమతి కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.
(Rc.C11-114833/2017) (E.No.156445/2017) (-2-)

19/163- ది.31-10-2016న రిటైర్ అయిన శ్రీమతి సి.వి.ఎస్. ఉత్తర లక్ష్మి, కోడ్ నెం.4696, మెడికల్ ఆఫీసర్ గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.Lr.SA.No.MC/004724/ SP/P-2/2016-17, తేది: 12-06-2017 నందు ఈ దిగువ తెలిపిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు:

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.37,979/-లు చొప్పున ది.01-11-2016 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.8,00,000/-లు ఒకే మొత్తముగాను,
3) కుటుంబ పింఛను రూ.37,979/-లు (అక్షరాల ముప్పై ఏడు వేల తొమ్మిది వందల డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే) పించనుదారుడు మరణించిన తేది నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.14-10-2024 వరకు ఏది ముందైతే అంత వరకు తదుపరి ది.15-10-2024 నుండి రూ.25,491/-లు చొప్పున ఒక్కింటికి (అక్షరాల ఇరవై ఐదు వేల నాలుగు వందల తొంభై ఒక్క రూపాయలు మాత్రమే) భార్య / భర్త కూడా మరణించిన యెడల అర్హత గల పిల్లలకు / కుమారులకు 25 సంవత్సరములు నిండు వరకు లేదా వివాహము అగు వరకు లేదా జీవన భృతి కలుగు వరకు ఏది ముందైతే అంత వరకు పింఛను సదుపాయములు 50 / 5 / 7 / 8 / 9 ప్రకారము చెల్లించవలయును.

కావున, సదరు పింఛను లాభములు శ్రీమతి సి.వి.ఎస్. ఉత్తర లక్ష్మి, కోడ్ నెం.4696, రిటైర్డ్ మెడికల్ ఆఫీసర్ గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F3-122587/2017)

20/164- ది.25-04-2016న చనిపోయిన శ్రీ బంగారు నాగరాజు, కోడ్ నెం.3897, పి.హెచ్. వర్కరు గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.Lr.SA.No.MC/004679/P-2/2016-17, తేది: 12-04-2017 నందు ఈ దిగువ తెలిపిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.17,085/-లు చొప్పున ది.25-04-2016 నుండి
2) పదవీ విరమణ పారితోషికము ఒక్కొక్కరికి రూ.1,32,846/-లు చొప్పున వారి భార్య శ్రీమతి బి.లక్ష్మి, కుమార్తె: బి.దివ్య జ్యోతి, కుమార్తె: బి.లావణ్య మరియు కుమారుడు: బి.వినయ్‌లకు మొత్తము రూ.5,31,384/-లు గాను,
3) కుటుంబ పింఛను నెలకు రూ.17,085/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన తేది నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.25-04-2023 వరకు ఏది ముందైతే అంత వరకు తదుపరి ది.26-04-2023 నుండి నెలకు రూ.10,251/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు చెల్లించవలెను.

కావున, సదరు పింఛను లాభములు శ్రీమతి బంగారు లక్ష్మి, చనిపోయిన పి.హెచ్. వర్కర్ శ్రీ బంగారు నాగరాజు గారి భార్యకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F4-104766/2017)

21/165- ది.31-12-2016న పదవీ విరమణ పొందిన శ్రీ కె.రమేష్ బాబు, కోడ్ నెం.3520, శానిటరీ మేస్త్రి గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.Lr.SA.No.MC/004674 / SP/P-2/2016-17, dt.28-01-2017 నందు ఈ దిగువ తెలిపిన పింఛను లాభములను సదరు శానిటరీ మేస్త్రి గారికి నిర్ణయించి పంపినారు.

1) వార్ధక్యము పింఛను నెలకు రూ.19,065/-లు చొప్పున ది.01-01-2017 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.7,24,746/-లుగా పింఛను నిబంధనల మేరకు చెల్లించవలయును.
3) కుటుంబ పింఛను నెలకు రూ.19,065/-లు (అక్షరాల పంతొమ్మిది వేల అర్వై ఐదు రూపాయలు మాత్రమే) చొప్పున పదవీ విరమణ తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.31-12-2022 వరకు ఏది ముందైతే అంత వరకు తదుపరి తేది: 01-01-2023 నుండి నెలకు రూ.11,439/-లు చొప్పున (అక్షరాల పదకొండు వేల నాలుగు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే) భార్య / భర్త కూడా మరణించిన యెడల అర్హత గల పిల్లలకు / కుమారులకు 25 సంవత్సరములు నిండు వరకు లేదా వివాహము అగు వరకు లేదా జీవన భృతి కలుగు వరకు ఏది ముందైతే అంత వరకు పింఛను సదుపాయములు 50 / 5 / 7 / 8 / 9 ప్రకారము చెల్లించవలయును.

కావున, సదరు వార్ధక్యము పింఛను మరియు పదవీ విరమణ పారితోషికములను శ్రీ కె.రమేష్ బాబు, కోడ్ నెం.3520, శానిటరీ మేస్త్రి గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F2-154143/2016)

22/166- ది.01-03-2017న చనిపోయిన శ్రీమతి బి.నాగజ్యోతి, కోడ్ నెం.3663, హెల్త్ విజిటర్ గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.Lr.SA.No.MC/004708/FP/P-2/2017-18, dt.17-05-2017 నందు ఈ దిగువ తెలిపిన పింఛను లాభములను సదరు చనిపోయిన హెల్త్ విజిటర్ గారి భర్త: శ్రీ బి.నాగాంజనేయ రావు గారికి నిర్ణయించి పంపినారు.

1) కుటుంబ పింఛను నెలకు రూ.27,705/-లు చొప్పున ది.02-03-2017 నుండి
2) పదవీ విరమణ పారితోషికము రూ.8,00,000/-లు
3) కుటుంబ పింఛను నెలకు రూ.27,705/-లు (అక్షరాల ఇర్వై ఏడు వేల ఏడు వందల ఐదు రూపాయలు మాత్రమే) పింఛనుదారుడు మరణించిన తేది నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.04-09-2024 వరకు ఏది ముందైతే అంత వరకు తదుపరి తేది: 05-09-2024 నుండి నెలకు రూ.16,623/-లు చొప్పున ఒక్కింటికి (అక్షరాల పదహారు వేల ఆరు వందల ఇర్వై మూడు రూపాయలు మాత్రమే) భార్య / భర్త కూడా మరణించిన యెడల అర్హత గల పిల్లలకు / కుమారులకు 25 సంవత్సరములు నిండు వరకు లేదా వివాహము అగు వరకు లేదా జీవన భృతి కలుగు వరకు ఏది ముందైతే అంత వరకు పింఛను సదుపాయములు 50 / 5 / 7 / 8 / 9 ప్రకారము చెల్లించవలయును.

కావున, సదరు కుటుంబ పింఛను మరియు పదవీ విరమణ పారితోషికములను చనిపోయిన శ్రీమతి బి.నాగజ్యోతి, కోడ్ నెం.3663, హెల్త్ విజిటర్ గారి కుటుంబ సభ్యులకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F3-119509/2017)

23/167- ది.15-01-2017న చనిపోయిన శ్రీ పి.సంజీవరావు, కోడ్ నెం.1485, శానిటరీ మేస్త్రి గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.Lr.SA.No.MC/004701/P-2/2017-18, dt.08-05-2017 నందు ఈ దిగువ తెలిపిన చనిపోయిన పింఛను లాభములను సదరు శానిటరీ మేస్త్రి గారి భార్య శ్రీమతి పి.జయప్రద గారికి, కుమార్తె: కుమారి: పి.అఖిల మరియు కుమారుడు: పి.శ్రావణ్ కుమార్ గార్లకు నిర్ణయించి పంపినారు.

1) కుటుంబ పింఛను నెలకు రూ.19,065/-లు చొప్పున ది.15-01-2017 నుండి
2) పదవీ విరమణ పారితోషికము రూ.7,44,530/-లు మూడు సమాన భాగములుగా, (భార్య శ్రీమతి పి.జయప్రద గారికి, కుమార్తె: కుమారి పి.అఖిల గార్లకు మరియు కుమారుడు: పి.శ్రావణ్ కుమార్ గార్లకు)
3) కుటుంబ పింఛను నెలకు రూ.19,065/-లు (అక్షరాల పంతొమ్మిది వేల అరవై ఐదు రూపాయలు మాత్రమే) చొప్పున మరణించిన తేది నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.14-01-2024 వరకు ఏది ముందైతే అంత వరకు తదుపరి తేది: 15-01-2024 నుండి నెలకు రూ.11,439/-లు చొప్పున (అక్షరాల పదకొండు వేల నాలుగు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే) భార్య / భర్త కూడా మరణించిన యెడల అర్హత గల పిల్లలకు/ కుమారులకు 25 సంవత్సరములు నిండు వరకు లేదా వివాహము అగు వరకు లేదా జీవన భృతి కలుగు వరకు ఏది ముందైతే అంత వరకు పింఛను సదుపాయములు 50/5/7/8/9 ప్రకారము చెల్లించవలయును.

కావున, సదరు కుటుంబ పింఛను మరియు పదవీ విరమణ పారితోషికములను శ్రీ పి.సంజీవరావు, కోడ్ నెం.1485, మరణించిన శానిటరీ మేస్త్రి గారి కుటుంబ సభ్యులకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F2-107993/2017)

24/168- ది.27-07-2016న చనిపోయిన శ్రీ ఏకుల నాగరాజు, కోడ్ నెం.5091, శానిటరీ మేస్త్రి గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.Lr.SA.No.MC/004688/DCRG/P-2/2016-17, dt.12-04-2017 నందు ఈ దిగువ తెలిపిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు.

a) పదవీ విరమణ పారితోషికము రూ.3,46,258/-లు శ్రీ ఏకుల నాగరాజు వారి భార్య శ్రీమతి వై.పద్మ మరియు వారి కుమార్తె: కుమారి వై.తేజశ్రీలకు రెండు సమాన భాగములుగా,
b) కుటుంబ పింఛను నెలకు రూ.13,300/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన తేది నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.27-07-2023 వరకు ఏది ముందైతే అంత వరకు తదుపరి తేది: 28-07-2023 నుండి నెలకు రూ.7,980/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు చెల్లించవలయును.

కావున, సదరు పింఛను లాభములు శ్రీమతి వై.పద్మ, చనిపోయిన శానిటరీ మేస్త్రి శ్రీ ఏకుల నాగరాజు గారి భార్యకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F2-101519/2017)

25/169- ది.28-02-2017న రిటైర్ అయిన శ్రీమతి జి.కమలమ్మ, కోడ్ నెం.3645, ఆయా గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.Lr.S.A.No.MC / 004696 / S.P / P-2 / 2016-17, dt.10-04-2017 నందు ఈ దిగువ తెలిపిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు:

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.18,550/-లు చొప్పున ది.01-03-2017 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.7,24,416/-లు ఒకే మొత్తముగాను,

కావున, సదరు పింఛను లాభములు శ్రీమతి జి.కమలమ్మ, కోడ్ నెం.3645, రిటైర్డ్ ఆయా గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.F3-157699/2017)

26/170- ది.30-06-2017న పదవీ విరమణ చేయుచున్న శ్రీమతి గుర్రం లక్ష్మి, కోడ్ నెం.3988 పి.హెచ్. వర్కరు గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/ 004709/S.P./P.2/2017-18, Dt.17-05-2017 నందు ఈ దిగువ తెల్పిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు:

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.17,085/-లు చొప్పున ది.01-07-2017 నుండి,

2) పదవీ విరమణ పారితోషికము రూ.6,67,211/-లు ఒకే మొత్తముగాను చెల్లించవలెను,

కావున, సదరు పింఛను లాభములను శ్రీమతి గుర్రం లక్ష్మి, కోడ్ నెం.3988 పి.హెచ్. వర్కరు గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.F3-116599/2017)

27/171- ది.30-06-2017న పదవీ విరమణ చేయుచున్న శ్రీమతి వడ్డాది కన్నమ్మ, కోడ్ నెం.2869, పి.హెచ్. వర్కరు గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/ 004713/S.P./P.2/2017-18, Dt.25-05-2017 నందు ఈ దిగువ తెల్పిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు:

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.18,550/-లు చొప్పున ది.01-07-2017 నుండి,

2) పదవీ విరమణ పారితోషికము రూ.7,24,416/-లు ఒకే మొత్తముగాను చెల్లించవలెను,

కావున, సదరు పింఛను లాభములను శ్రీమతి వడ్డాది కన్నమ్మ, కోడ్ నెం.2869, పి.హెచ్. వర్కరు గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.F3-116850/2017)

28/172- ది.30-06-2017న పదవీ విరమణ చేయుచున్న శ్రీమతి కగ్గా సీతామహాలక్ష్మి, కోడ్ నెం.2633, పి.హెచ్. వర్కరు గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.Lr.SA.No.MC/ 004710/SP/P-2/2017-18, తేది: 17-05-2017 నందు ఈ దిగువ తెలిపిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.18,550/-లు చొప్పున ది.01-04-2017 నుండి
2) పదవీ విరమణ పారితోషికము రూ.7,24,416/-లు ఒకే మొత్తముగాను,
3) కుటుంబ పింఛను నెలకు రూ.18,550/-లు చొప్పున రిటైర్ అయిన తేది నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.30-06-2022 వరకు ఏది ముందైతే అంత వరకు తదుపరి ది.01-07-2022 నుండి నెలకు రూ.11,130/-లు చొప్పున (అక్షరాల పదకొండ వేల నూట ముప్పై రూపాయలు మాత్రమే) భార్య / భర్త కూడా మరణించిన యెడల అర్హత గల పిల్లలకు / కుమారులకు 25 సంవత్సరములు నిండు వరకు లేదా వివాహము అగు వరకు లేదా జీవన భృతి కలుగు వరకు ఏది ముందైతే అంత వరకు పింఛను సదరుపాయములు 50 / 5 / 7 / 8 / 9 ప్రకారము చెల్లించవలెను.

కావున, సదరు పింఛను లాభములు శ్రీమతి కగ్గా సీతా మహాలక్ష్మి, కోడ్ నెం.2633, పి.హెచ్. వర్కర్ గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-116289/2017)

29/173- ది.31-03-2017న రిటైర్ అయిన శ్రీ జె.పుల్లయ్య, కోడ్ నెం.3286, పి.హెచ్. వర్కరు గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.Lr.SA.No.MC/004698/SP/P-2/2016-17, తేది: 22-04-2017 నందు ఈ దిగువ తెలిపిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.18,035/-లు చొప్పున ది.01-04-2017 నుండి
2) పదవీ విరమణ పారితోషికము రూ.7,04,303/-లు ఒకే మొత్తముగాను,

3) కుటుంబ పింఛను నెలకు రూ.18,035/-లు చొప్పున రిటైర్ అయిన తేది నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.09-03-2022 వరకు ఏది ముందైతే అంత వరకు తదుపరి ది.10-03-2022 నుండి నెలకు రూ.10,821/-లు చొప్పున (అక్షరాల పది వేల ఎనిమిది వందల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే) భార్య / భర్త కూడా మరణించిన యెడల అర్హత గల పిల్లలకు / కుమారులకు 25 సంవత్సరములు నిండు వరకు లేదా వివాహము అగు వరకు లేదా జీవన భృతి కలుగు వరకు ఏది ముందైతే అంత వరకు పింఛను సదుపాయములు 50 / 5 / 7 / 8 / 9 ప్రకారము చెల్లించవలెను.

కావున, సదరు పింఛను లాభములు శ్రీ జె.పుల్లయ్య, కోడ్ నెం.3286, రిటైర్డ్ పి.హెచ్. వర్కర్ గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-112085/2017)

30/174- ది.26-01-2017న చనిపోయిన శ్రీ బేతపూడి దావీదు, కోడ్ నెం.5363, పి.హెచ్. వర్కరు గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.Lr.SA.No.MC/004707/SP/P-2/2017-18, తేది: 17-05-2017 ప్రకారము ఈ దిగువ తెలిపిన పింఛను లాభములను సదరు వర్కరు గారి భార్య శ్రీమతి బి.సుజానమ్మ మరియు కుమారులు: శ్రీ బి.నాని, శ్రీ బి.సురేష్ బాబు గార్లకు నిర్ణయించి పంపినారు.

1) పదవీ విరమణ పారితోషికము రూ.2,98,145/-లు మూడు సమాన భాగములుగా, (భార్య: శ్రీమతి బి.సుజానమ్మ మరియు కుమారులు: శ్రీ బి.నాని, శ్రీ బి.సురేష్ బాబు గార్లకు)
2) కుటుంబ పింఛను నెలకు రూ.12,920/-లు చొప్పున మరణించిన తేది అనగా ది.26-01-2017 నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.09-07-2024 వరకు ఏది ముందైతే అంత వరకు తదుపరి ది.10-07-2024 నుండి నెలకు రూ.7,752/-లు చొప్పున (అక్షరాల ఏడు వేల ఏడు వందల యాభై రెండు రూపాయలు మాత్రమే) భార్య కూడా మరణించిన యెడల అర్హత గల పిల్లలకు / కుమారులకు 25 సంవత్సరములు నిండు వరకు లేదా వివాహము అగు వరకు లేదా జీవన భృతి కలుగు వరకు ఏది ముందైతే అంత వరకు పింఛను సదుపాయములు 50 / 5 / 7 / 8 / 9 ప్రకారము చెల్లించవలెను.

కావున, సదరు పారితోషికములను చనిపోయిన శ్రీ బేతపూడి దావీదు, కోడ్ నెం.5363, పి.హెచ్. వర్కర్ గారి భార్య శ్రీమతి బి.సుజానమ్మ మరియు కుమారులు: శ్రీ బి.నాని, శ్రీ బి.సురేష్ బాబు గార్లకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-114224/2017)

31/175- శ్రీమతి యం.రమణమ్మ, రిటైర్డ్ పబ్లిక్ హెల్త్ వర్కర్ PPO No.2905 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారు రివైజ్డ్ పెన్షన్‌ను లేఖ నెం.MC/004405/P-2/2016-17, తేది: 17-05-2017 ద్వారా రివైజ్డ్ పింఛను రూ.18,035/-లు మరియు పదవీ విరమణ పారితోషికము రూ.1,42,725/-లకు మంజూరు చేసియున్నారు.

ది.01-07-2014 నుండి రివైజ్డ్ పింఛను రూ.18,035/-లు (అక్షరాల పద్దెనిమిది వేల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే) పింఛనుదారుడు మరణించిన తేది నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.30-06-2019 వరకు ఏది ముందైతే అంత వరకు తదుపరి ది.01-07-2019 నుండి రూ.10,821/-లు చొప్పున (అక్షరాల పది వేల ఎనిమిది వందల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే) భార్య / భర్త కూడా మరణించిన యెడల అర్హత గల పిల్లలకు / కుమారులకు 25 సంవత్సరములు నిండు వరకు లేదా వివాహము అగు వరకు లేదా జీవన భృతి కలుగు వరకు ఏది ముందైతే అంత వరకు పింఛను సదుపాయములు 50 / 5 / 7 / 8 / 9 ప్రకారము చెల్లించవలెను.

కావున, సదరు రివైజ్డ్ పింఛను శ్రీమతి యం. రమణమ్మ, రిటైర్డ్ పబ్లిక్ హెల్త్ వర్కర్, PPO No.2905 గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.F3-112851/2017)

32/176- శ్రీ కె.పుల్లయ్య, రిటైర్డ్ పబ్లిక్ హెల్త్ వర్కర్, PPO No.2997 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారు రివైజ్డ్ పెన్షన్‌ను Lr.No.MC/004541/SP/P-2/2016-17, తేది: 11-04-2017 ద్వారా dt.01-07-2015 నుండి రివైజ్డ్ పెన్షన్ నెలకు రూ.19,065/-లు మరియు పదవీ విరమణ పారితోషికము రూ.1,75,725/-లకు మంజూరు చేసియున్నారు.

దీ.01-07-2015 నుండి రివైజ్డ్ పింఛను రూ.19,065/-లు (అక్షరాల పంతొమ్మిది వేల అరవై ఐదు రూపాయలు మాత్రమే) పింఛనుదారుడు మరణించిన తేది నుండి 7 సంవత్సరముల తరువాత లేదా దీ.30-06-2020 వరకు ఏది ముందైతే అంత వరకు తదుపరి దీ.01-07-2020 నుండి రూ.11,439/-లు చొప్పున (అక్షరాల పదకొండు వేల నాలుగు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే) భార్య / భర్త కూడా మరణించిన యెడల అర్హత గల పిల్లలకు / కుమారులకు 25 సంవత్సరములు నిండు వరకు లేదా వివాహము అగు వరకు లేదా జీవన భృతి కలుగు వరకు ఏది ముందైతే అంత వరకు పింఛను సదుపాయములు 50 / 5 / 7 / 8 / 9 ప్రకారము చెల్లించవలెను.

కావున, సదరు రివైజ్డ్ పింఛను శ్రీ కె.పుల్లయ్య, రిటైర్డ్ పబ్లిక్ హెల్త్ వర్కర్, PPO No.2997 గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-104085/2017)

33/177- దీ.26-10-2016న చనిపోయిన పాలెపు బాబ్జి, కోడ్ నెం.3196, పబ్లిక్ హెల్త్ వర్కర్ గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.Lr.SA.No.MC/004699/SP/P-2/2016-17, dt.22-05-2017 నందు ఈ దిగువ తెలిపిన పింఛను లాభములను పబ్లిక్ హెల్త్ వర్కర్ గారి భార్య శ్రీమతి పి.నూకాలమ్మ మరియు కుమారులు: శ్రీ పి.తిరుమలరావు మరియు శ్రీ పి.రవికుమార్ గారికి నిర్ణయించి పంపినారు.

1) కుటుంబ పింఛను నెలకు రూ.13,300/-లు చొప్పున దీ.27-10-2016 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.5,19,387/-లు మూడు సమాన భాగములుగా, (భార్య శ్రీమతి పి.నూకాలమ్మ, కుమారులు: శ్రీ పి.తిరుమలరావు మరియు శ్రీ పి.రవికుమార్ గార్లకు)
3) కుటుంబ పింఛను నెలకు రూ.13,300/-లు (అక్షరాల పదమూడు వేల మూడు వందల రూపాయలు మాత్రమే) పింఛనుదారుడు మరణించిన తేది నుండి 7 సంవత్సరముల తరువాత లేదా దీ.26-01-2023 వరకు ఏది ముందైతే అంత వరకు తదుపరి తేది: 27-01-2023 నుండి నెలకు రూ.7,980/-లు చొప్పున (అక్షరాల ఏడు వేల తొమ్మిది వందల ఎనభై రూపాయలు మాత్రమే) భార్య / భర్త కూడా మరణించిన యెడల అర్హత గల పిల్లలకు/ కుమారులకు 25 సంవత్సరములు నిండు వరకు లేదా వివాహము అగు వరకు లేదా జీవన భృతి కలుగు వరకు ఏది ముందైతే అంత వరకు పింఛను సదుపాయములు 50 / 5 / 7 / 8 / 9 ప్రకారము చెల్లించవలయును.

కావున, సదరు కుటుంబ పింఛను మరియు పదవీ విరమణ పారితోషికములను చనిపోయిన పాలెపు బాబ్జి, కోడ్ నెం.3196, పబ్లిక్ హెల్త్ వర్కర్ గారి కుటుంబ సభ్యులకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-105865/2017)

34/178- శ్రీమతి కె.సీతమ్మ, రిటైర్డ్ పబ్లిక్ హెల్త్ వర్కర్, PPO No.2936 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారు రివైజ్డ్ పెన్షన్‌ను S.A.No.MC / 004401 / S.P / P-2 / 2017-18, dt.08-05-2017 ద్వారా రూ.18,550/-లు మరియు పదవీ విరమణ పారితోషికము రూ.1,46,718/-లను మంజూరు చేసియున్నారు.

కావున, సదరు రివైజ్డ్ పింఛను శ్రీమతి కె.సీతమ్మ, రిటైర్డ్ పబ్లిక్ హెల్త్ వర్కర్, PPO No.2936 గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.F3-112617/2017)

35/179 - విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్యా మొదలగు పద్దుల యొక్క ది.15-05-2017 నుండి ది.20-05-2017వ తేదీ మరియు ది.22-05-2017 నుండి ది.03-06-2017వ తేదీలతో ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘము వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపర్చడమైనది.
[Rc.E.O.A No.1/96(B2)]

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గారికి,
" అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
" అందరు అధికారులకు,
" ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్సు గారికి,
" కమీషనరు గారి టేబులునకు.
" నోటీసు బోర్డునకు.

**ది.22-06-2017_గురువారం సాయంత్రం గం.4.30 ని.లకు జరుగు**
**స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారి**
**అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

***

36/180 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో రిపీటర్ స్టేషన్ నందు వైర్‌లెస్ కమ్యూనికేషన్ సిస్టమ్ నిర్వహణ, తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు సౌండ్ సిస్టమ్ & ఎలక్ట్రికల్ నిర్వహణ, జనరేటర్ నిర్వహణ నిమిత్తము గతము నుండి 9 మంది కాంట్రాక్టు స్కిల్డ్ ఎలక్ట్రీషియన్స్‌ను అవుట్ సోర్సింగ్ విధానంలో టెండర్లు పిలిచి వినియోగించుట జరుగుచున్నది. ప్రస్తుతం టెండర్ కాల పరిమితి ది.31-03-2017తో ముగిసినది. వీరిని కొనసాగించుటకు ది.01-04-2017 నుండి ది.31-03-2018 వరకు అనగా సంవత్సర కాలమునకు అంచనాలు రూపొందించి స్థాయీ సంఘం వారి ఆమోదం కొరకు సమర్పించగా స్థాయీ సంఘం వారు 3 నెలల కాలమునకు అనగా ది.01-04-2017 నుండి ది.30-06-2017 వరకు (SCR No.21, dt.6-4-2017 ప్రకారము) ఆమోదించడమైనది. ప్రస్తుతం 9 మంది కాంట్రాక్టు స్కిల్డ్ ఎలక్ట్రీషియన్స్ కాల పరిమితి ది.30-06-2017తో ముగియుచున్నది. రిపీటర్ స్టేషన్ నందు వైర్ లెస్ కమ్యూనికేషన్ సిస్టమ్ నిర్వహణ మరియు ఎలక్ట్రికల్ నిర్వహణ పని తీరును పరిశీలించుటకు వీరి సేవలు అవసరం ఉన్నందున వీరిని కొనసాగించుటకు 9 నెలల కాలమునకు అనగా ది.01-07-2017 నుండి ది.31-03-2018 వరకు అంచనాలు ఈ క్రింది విధముగా రూపొందించడమైనది.

| *క్రమ సంఖ్య* | *సిబ్బంది* | *పీరియడ్ మరియు రోజులు* | *దినమునకు నిర్ణయించబడిన వేతనం* | *మొత్తం రూ.* |
|---|---|---|---|---|
| 1 | కాంట్రాక్టు స్కిల్డ్ ఎలక్ట్రీషియన్స్ | ది.1-7-2017 నుండి<br>ది.31-3-2018 వరకు<br>2466 రోజులు<br>(9 x 274 = 2466) | 515 (2466 x 515)<br>EPF Share - 13.36%<br>ESI Share - 4.75%<br>Provision<br>**Total =** | 12,69,990-00<br>1,69,671-00<br>60,325-00<br>14-00<br>**రూ.15,00,000-00** |
| (అక్షరాలా పదిహేను లక్షల రూపాయలు మాత్రమే) | | | | |

కావున, పైన పేర్కొనబడిన విధంగా ది.01-07-2017 నుండి ది.31-03-2018 వరకు 9 మంది కాంట్రాక్టు స్కిల్డ్ ఎలక్ట్రీషియన్లకు వేతనాల కొరకు అంచనాలు తయారు చేయగా షుమారు రూ.15,00,000/-లు వ్యయం అగును. ఈ మొత్తమును నగరపాలక సంస్థ సాధారణ బడ్జెట్ 2017-18 నందు పొందుపరచుట జరిగినది. కావున, పైన తెలియపరచిన కాంట్రాక్టు సిబ్బందిని అవుట్ సోర్సింగ్ విధానంలో టెండర్లు పిలిచి వినియోగించుటకు స్థాయీ సంఘం వారి ఆమోదం కొరకు ముందుంచడమైనది.

(Rc.E3-109018/2017)

37/181 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో స్కూల్స్, పార్కులు, మునిసిపల్ కాంప్లెక్సులు, మునిసిపల్ ఆఫీసు బిల్డింగ్స్, హెల్త్ సెంటర్స్, స్టేడియమ్‌లు, జక్కంపూడి హౌసింగ్ కాలనీ మొదలగు వాటి యందు ఎలక్ట్రికల్ నిర్వహణ కొరకు మరియు వీధి దీపముల నిర్వహణ పని తీరును పరిశీలించుటకు 16 మంది కాంట్రాక్టు స్కిల్డ్ ఎలక్ట్రీషియన్స్‌ను అవుట్ సోర్సింగ్ విధానంలో టెండర్లు పిలిచి వినియోగించుట జరుగుచున్నది. ప్రస్తుతం టెండర్ కాల పరిమితి ది.31-03-2017తో ముగిసినది. వీరిని కొనసాగించుటకు ది.01-04-2017 నుండి ది.31-03-2018 వరకు అనగా ఒక సంవత్సర కాలమునకు అంచనాలు రూపొందించి స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు సమర్పించగా స్థాయీ సంఘము వారు 3 నెలల కాలమునకు అనగా ది.01-04-2017 నుండి ది.30-06-2017 వరకు S.C.R. No.22, Dt.06-04-2017 నందు ఆమోదించడమైనది. ప్రస్తుతము 16 మంది కాంట్రాక్టు స్కిల్డ్ ఎలక్ట్రీషియన్స్ కాల పరిమితి ది.30-06-2017తో ముగియుచున్నది. ఎలక్ట్రికల్ నిర్వహణ కొరకు మరియు వీధి దీపముల నిర్వహణ పని తీరును పరిశీలించుటకు వీరి సేవలు

అవసరమైవున్నందున వీరిని కొనసాగించుటకు 9 నెలల కాలమునకు అనగా ది.01-07-2017 నుండి ది.31-03-2018 వరకు అంచనా ఈ క్రింది విధముగా రూపొందించడమైనది.

| క్రమ సంఖ్య | సిబ్బంది | పీరియడ్ మరియు రోజులు | దినమునకు నిర్ణయించబడిన వేతనం | మొత్తం రూ. |
|---|---|---|---|---|
| 1 | కాంట్రాక్టు స్కిల్డ్ ఎలక్ట్రీషియన్స్ | ది.1-7-2017 నుండి ది.31-3-2018 వరకు 4384 రోజులు (16 x 274 = 4384) | 515 (4384 x 515)<br>EPF Share - 13.36%<br>ESI Share - 4.75%<br>Provision<br>**Total =** | 22,57,760-00<br>3,01,637-00<br>1,07,244-00<br>359-00<br>**రూ.26,67,000-00** |
| (అక్షరాల ఇరవై ఆరు లక్షల అరవై ఏడు వేల రూపాయలు మాత్రమే) | | | | |

కావున, పైన పేర్కొనబడిన విధంగా ది.01-07-2017 నుండి ది.31-03-2018 వరకు 16 మంది కాంట్రాక్టు స్కిల్డ్ ఎలక్ట్రీషియన్లకు వేతనాల కొరకు అంచనాలు తయారు చేయగా షుమారు రూ.26,67,000/-లు వ్యయం అగును. ఈ మొత్తమును నగరపాలక సంస్థ సాధారణ బడ్జెట్ 2017-18 నందు పొందుపరచుట జరిగినది. కావున, పైన తెలియపరచిన కాంట్రాక్టు సిబ్బందిని అవుట్ సోర్సింగ్ విధానంలో టెండర్లు పిలిచి వినియోగించుటకు, స్థాయీ సంఘం వారి ఆమోదం కొరకు ముందుంచడమైనది.
(Rc.E3-123287/2017)

38/182- విజయవాడ నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ సెక్షన్ నందు 65 మంది డ్రైవర్స్ మరియు 56 మంది క్లీనర్స్ యొక్క కాల పరిమితి ది.31-05-2017వ తేదీతో ముగిసినందున, చీఫ్ మెడికల్ ఆఫీసర్ హెల్త్ గారు వీరి యొక్క సేవలను ప్రస్తుత కాంట్రాక్టర్ ద్వారా జూన్, 2017 మరియు జూలై, 2017 2 నెలలకు పాత అంచనాలు ప్రకారం జీతం చెల్లించుటకు మరియు ఆగష్టు, 2017 నుండి జనవరి, 2018 వరకు టెండర్స్ పిలుచుటకు కమీషనర్ గారి అనుమతి తీసుకొనడమైనది అని వారి U.O. నోట్ ద్వారా తెలియపరచినారు.

కావున, పైన పేర్కొనబడిన 65 మంది డ్రైవర్స్ మరియు 56 మంది క్లీనర్స్ ప్రస్తుత కాంట్రాక్టర్ ద్వారా జూన్, 2017 మరియు జూలై, 2017 2 నెలలకు పాత అంచనాలు ప్రకారం జీతం చెల్లించుటకు తయారు చేసిన అంచనాలు డ్రైవర్స్‌కి రూ.23,89,000/-లు మరియు క్లీనర్స్‌కి రూ.14,56,000/-లు మొత్తము రూ.38.45 లక్షలు పరిపాలన ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచనను చదవడమైనది.
(ఆర్.సి.యఫ్.13-115412/2017)

39/183- విజయవాడ నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ సెక్షన్ నందు ప్రస్తుతము 56 మంది కాంట్రాక్టు క్లీనర్స్ యొక్క కాంట్రాక్టు కాల పరిమితి ది.31-05-2017వ తేదీతో ముగియుచున్నందున, CMOH గారు వీరి యొక్క సేవలను మరియొక 6 నెలలపాటు వినియోగించుకొనుటకుగాను వారి U.O. Note No.Rc.F13-115413/2017, Dt.03-06-2017 ద్వారా కోరినారు. సదరు CMOH గారి U.O.Note ప్రకారంగా 56 మంది కాంట్రాక్టు క్లీనర్లను రోజు వారి సేవలను కాంట్రాక్టు పద్ధతిపై మరియొక 6 నెలలపాటు అనగా ది.01-08-2017 నుండి ది.31-01-2018 వరకు వినియోగించుటకు అంచనాలు రూ.43.66 లక్షలకు తయారు చేయుటమైనది.

కావున, పైన పేర్కొనబడిన విధముగా 56 మంది కాంట్రాక్టు క్లీనర్స్ సేవలను రోజువారి కాంట్రాక్టు పద్ధతిపై 6 నెలలపాటు వినియోగించుటకు తయారు చేయబడిన అంచనాలు రూ.43.66 లక్షలు పరిపాలన ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచనను చదవడమైనది.
(ఆర్.సి.యఫ్.13-115413/2017)

40/184- విజయవాడ నగరపాలక సంస్థచే శాశ్వత ప్రాతిపదికన నడుపబడుచున్న మాతా శిశు సంరక్షణ కేంద్రములు - 1) కొత్తపేట, 2) రామరాజ్య నగర్, 3) రాజీవ్ నగర్ మరియు 4) కృష్ణలంక ప్రాంతముల మెటర్నిటీ హోమ్స్‌కు సంబంధించిన డాక్టర్లు (డెంటిస్ట్‌లు), స్టాఫ్ నర్సులు, హెల్త్ అసిస్టెంట్స్, ల్యాబ్ టెక్నీషియన్స్, థియేటర్ అసిస్టెంట్స్, ఆయాలు, ల్యాబ్ అసిస్టెంట్స్ మొత్తము 18 మంది మెడికల్ సిబ్బంది సేవలు సంబంధిత ప్రాంత ప్రజలకు అవసరమైనందున వారి కాంట్రాక్టు కాల పరిమితి ప్రతి సంవత్సరము స్థాయీ సంఘము వారి ఆమోదము పొందుచున్నందున మెడికల్ స్టాఫ్ కాల పరిమితి ది.01-04-2017 నుండి ది.31-03-2018 వరకు పొడిగించుటకు మరియు 4 మెటర్నిటీ హోమ్స్‌లో గత 19 సంవత్సరములుగా పనిచేయుచున్న కాంట్రాక్టు సిబ్బందిని వారు విధులలోనికి తీసుకున్న సందర్భములో కేటాయించిన ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము పారితోషికము చెల్లించుచున్నారు. ప్రస్తుతము వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా G.O.151, dt.08-08-2016 ప్రకారము కాంట్రాక్టు సిబ్బందికి పారితోషికము పెంచవలసినదిగా కోరినారు.

కావున, సదరు కాంట్రాక్టు సిబ్బందికి పారితోషికము పెంపుదల ఈ క్రింది విధముగా వున్నది.

| వ. నెం. | పేరు మరియు హోదా | పనిచేయుచున్న మెటర్నిటీ హోమ్ | పనిచేయుచున్న తేది | ప్రస్తుతము పారితోషికము | G.O.151 ప్రకారము పెంచవలసిన పారితోషికము | నేషనల్ హెల్త్ మిషన్ G.O. వారి ప్రకారము పెంచవలసిన పారితోషికము | కమీషనర్ గారి రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | M.విజయకుమారి, స్టాఫ్ నర్స్ | కొత్తపేట | 31-07-1999 | 6,700/- | 15,000/- | Rs. 13,00,000/- | That as the salaries as proposed under G.O.151, is going to create a 3 times increase and also as there is another G.O. under National Health Mission, wherein the financial burden to the Corporation is less. I opine that the salaries as per National Health Mission G.O. may be considered. |
| 2 | బి.రాజమణి, స్టాఫ్ నర్స్ | రాజీవ్ నగర్ | 17-06-2010 | 6,700/- | 15,000/- | | |
| 3 | పి.వనజాక్షి, స్టాఫ్ నర్స్ | రామరాజ్య నగర్ | 17-06-2010 | 6,700/- | 15,000/- | | |
| 4 | సి.హెచ్. జాహ్నవి, ల్యాబ్ టెక్నీషియన్ | కొత్తపేట | 23-02-2007 | 5,500/- | 15,000/- | | |
| 5 | టి.పి. కళ్యాణి, ల్యాబ్ టెక్నీషియన్ | రామరాజ్య నగర్ | 06-04-2001 | 3,900/- | 15,000/- | | |
| 6 | N. విజయ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ | రాజీవ్ నగర్ | 04-06-1998 | 3,900/- | 15,000/- | | |
| 7 | Ch. నాగమణి, ల్యాబ్ టెక్నీషియన్ | రాజీవ్ నగర్ | 17-10-2007 | 3,900/- | 15,000/- | | |
| 8 | D.S.S.E. రాణి, ల్యాబ్ టెక్నీషియన్ | కృష్ణలంక | 06-04-2001 | 3,900/- | 15,000/- | | |
| 9 | B. లక్ష్మి, ఆయా | కృష్ణలంక | 04-06-1998 | 3,900/- | 12,000/- | | |

పై తెలిపిన విధముగా కాంట్రాక్టు స్టాఫ్ నర్సులకు, ల్యాబ్ టెక్నీషియన్ మరియు ఆయాలకు ప్రస్తుత ఆర్థిక పరిస్థితి దృష్ట్యా పారితోషికము పెంచుటకు అనుమతి కోరడమైనది.

A) 1) కొత్తపేట, 2) రామరాజ్య నగర్, 3) రాజీవ్ నగర్ మరియు 4) కృష్ణలంక ప్రాంతముల మెటర్నిటీ హోమ్స్‌కు సంబంధించిన డాక్టర్లు (డెంటిస్ట్‌లు), స్టాఫ్ నర్సులు, హెల్త్ అసిస్టెంట్స్, ల్యాబ్ టెక్నీషియన్స్, థియేటర్ అసిస్టెంట్స్, ఆయా, ల్యాబ్ అసిస్టెంట్స్, మొత్తము 18 మంది మెడికల్ సిబ్బందికి ది.01-04-2017 నుండి ది.31-03-2018 వరకు పై తెలిపిన వారి సేవలు అవసరమైనందున, కాంట్రాక్టు కాల పరిమితి పొడిగించుటకు ఆమోదము కోరటమైనది.

ప్రస్తుతము కాంట్రాక్టు స్టాఫ్ నర్సులకు, ల్యాబ్ టెక్నీషియన్ మరియు ఆయాలకు కలిపి పారితోషికము సంవత్సరమునకు రూ.5,40,000/-లు చెల్లించడము జరుగుచున్నది.

B) 1) G.O.Ms.No.151, dt.08-08-2016 ప్రకారము కాంట్రాక్టు స్టాఫ్ నర్సులకు ల్యాబ్ టెక్నీషియన్‌కు మరియు ఆయాకు కలిపి పారితోషికము పెంపుదల చేస్తే సంవత్సరమునకు రూ.16,00,000/-లు చెల్లించవలసి వుంటుంది.

2) F.No.10 (16)/2016-NRHM-1, dt.4-7-2016 ప్రకారము కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుచున్న స్టాఫ్ నర్సులకు, ల్యాబ్ టెక్నీషియన్, ఆయాకు పెంపుదలచేస్తే సంవత్సరమునకు రూ.13,00,000/-లు చెల్లించవలసి వుంటుంది.

కావున, పై తెల్పిన విధముగా మెటర్నిటీ హోమ్స్ నందు పనిచేయుచున్న కాంట్రాక్టు స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్ మరియు ఆయాకు పారితోషికము పెంచుటకు మరియు కాల పరిమతి ది.01-04-2017 నుండి ది.31-03-2018 వరకు పొడిగించుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కొరకు సమర్పించటమైనది.

(Rc.F1-108726/2017)

41/185- శ్రీ డి.సీతారామయ్య, రిటైర్డు శానిటరీ సూపర్‌వైజర్, PPO No.1260 ది.29-08-2016న గల అర్జీ నందు తన భార్య శ్రీమతి డి.సుశీల వైద్యం నిమిత్తముగా ఎల్.వి. ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్, హైదరాబాద్ నందు ట్రీట్‌మెంట్ చేయించుకున్నట్లు తెలియపరుచుచూ, ఆ వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లును రూ.26,000/-లు రీయింబర్స్‌మెంట్ చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ వారికి పంపగా, వారు వారి యొక్క లేఖ నెం.Rc.No.156/MR/G7/16-17, తేది: 15-03-2016 నందు శ్రీ డి.సీతారామయ్య, రిటైర్డు శానిటరీ సూపర్‌వైజర్ గారి భార్యకు ఎడమ కన్నుకు "CATARACT SURGERY" నిమిత్తముగా చెల్లించవలసిన మొత్తము రూ.10,000/-లుగా సిఫార్సు చేసినారు.

సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.10,000/-లను మెడికల్ రీయింబర్స్‌మెంట్ ఖర్చుగా శ్రీ డి.సీతారామయ్య, రిటైర్డ్ శానిటరీ సూపర్‌వైజర్‌నకు చెల్లించుటకుగాను స్థాయీ సంఘం వారిని కోరుచున్న ఆఫీసు వారి సూచన చదవడమైనది.

[Rc.F3-139799/2016]

42/186- శ్రీ డి.సీతారామయ్య, రిటైర్డు శానిటరీ సూపర్‌వైజర్, PPO No.1260 ది.19-08-2016న గల అర్జీ నందు తన భార్య శ్రీమతి డి.సుశీల వైద్యం నిమిత్తముగా ఎల్.వి. ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్, హైదరాబాద్ నందు ట్రీట్‌మెంట్ చేయించుకున్నట్లు తెలియపరుచుచూ, ఆ వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లును రూ.26,000/-లు రీయింబర్స్‌మెంట్ చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ వారికి పంపగా, వారు వారి యొక్క లేఖ నెం.Rc.No.916/MR/G7/16, తేది: 03-11-2016 నందు శ్రీ డి.సీతారామయ్య, రిటైర్డు శానిటరీ సూపర్‌వైజర్ గారి భార్యకు వైద్యం "CATARACT SURGERY FOR THE RIGHT EYE" నిమిత్తముగా ది.19-03-2016న ఎల్.వి. ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్, హైదరాబాద్ నందు వైద్యము చేయించినందులకుగాను చెల్లించవలసిన మొత్తము రూ.10,000/-లుగా సిఫార్సు చేసినారు.

సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.10,000/-లను మెడికల్ రీయింబర్స్‌మెంట్ ఖర్చుగా శ్రీ డి.సీతారామయ్య, రిటైర్డ్ శానిటరీ సూపర్‌వైజర్‌నకు చెల్లించుటకుగాను స్థాయీ సంఘం వారిని కోరుచున్న ఆఫీసు వారి సూచన చదవడమైనది.

[Rc.F3-139798/2016]

43/187- శ్రీ డి.సీతారామయ్య, రిటైర్డు శానిటరీ సూపర్‌వైజర్, PPO No.1260 ది.29-08-2016న గల అర్జీ నందు తన వైద్యం నిమిత్తముగా ఎల్.వి. ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్, హైదరాబాద్ నందు ట్రీట్‌మెంట్ చేయించుకున్నట్లు తెలియపరుచుచూ, ఆ వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లును రూ.39,000/-లు రీయింబర్స్‌మెంట్ చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ వారికి పంపగా, వారు వారి యొక్క లేఖ నెం.Rc.No.917/MR/G7/16, తేది: 03-11-2016 నందు శ్రీ డి.సీతారామయ్య, రిటైర్డు శానిటరీ సూపర్‌వైజర్ గారి ఎడమ కన్నుకు "CATARACT SURGERY" నిమిత్తముగా చెల్లించవలసిన మొత్తము రూ.10,000/-లుగా సిఫార్సు చేసినారు.

సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.10,000/-లను మెడికల్ రీయింబర్స్‌మెంట్ ఖర్చుగా శ్రీ డి.సీతారామయ్య, రిటైర్డ్ శానిటరీ సూపర్‌వైజర్‌నకు చెల్లించుటకుగాను స్థాయీ సంఘం వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

[Rc.F3-139800/2016]

44/188- శ్రీమతి ఎన్.దుర్గమ్మ, పి.హెచ్. వర్కర్, కోడ్ నెం.2630 ది.16-07-2016 గల అర్జీ నందు తన అత్యవసర వైద్య ఖర్చులు అనగా "TYPE-II DM WITH HTN WITH COPD WITH TYPE-II RESPIRATORY FAILURE" నిమిత్తము ఆంధ్రా హాస్పిటల్, సూర్యారావు పేట, విజయవాడ నందు ది.30-04-2016 నుండి ది.10-05-2016 వరకు మొత్తము రూ.1,38,334/-లు ఖర్చు అయినదనియు, సదరు మొత్తము రీయింబర్స్‌మెంట్ చేయవలసినదిగా కోరియున్నారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డాక్టర్ NTR వైద్య సేవా ట్రస్ట్ వారికి పంపగా, వారు వారి యొక్క లేఖ నెం.Dr.NTRVST/EHS-MR/DME, 35121/MA-A/2016 నందు శ్రీమతి N. దుర్గమ్మ, పి.హెచ్. వర్కరు గారికి చెల్లించవలసిన మొత్తము రూ.94,084/-లుగా సిఫార్సు చేసినారు.

చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డాక్టర్ NTR వైద్య సేవా ట్రస్ట్ వారు వారి స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.94,084/-లను మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు శ్రీమతి ఎన్.దుర్గమ్మ, పి.హెచ్. వర్కర్ గారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

[Rc.F11-134856/2016]

45/189- శ్రీ ఎస్. శివాజీ, రిటైర్డ్ పబ్లిక్ హెల్త్ వర్కర్, PPO No.2956 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారు రివైజ్డ్ పెన్షన్‌ను SA.No.MC/004463/SP/P-2/2017-18, తేది: 08-05-2017 ద్వారా dt.01-05-2015 నుండి రివైజ్డ్ పెన్షన్ నెలకు రూ.19,065/-లు మరియు పదవీ విరమణ పారితోషికము రూ.1,75,725/-లకు మంజూరు చేసియున్నారు.

ది.01-05-2015 నుండి రివైజ్డ్ పింఛను రూ.19,065/-లు (అక్షరాల పంతొమ్మిది వేల అరవై ఐదు రూపాయలు మాత్రమే) పింఛనుదారుడు మరణించిన తేది నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.11-04-2020 వరకు ఏది ముందైతే అంత వరకు తదుపరి ది.12-04-2020 నుండి రూ.11,439/-లు చొప్పున ఒక్కింటికి (అక్షరాల పదకొండు వేల నాలుగు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే) భార్య / భర్త కూడా మరణించిన యెడల అర్హత గల పిల్లలకు కుమారులకు 25 సంవత్సరములు నిండు వరకు లేదా వివాహము అగు వరకు లేదా జీవన భృతి కలుగు వరకు ఏది ముందైతే అంత వరకు పింఛను సదుపాయములు 50 / 5 / 7 / 8 / 9 ప్రకారము చెల్లించవలెను.

కావున, సదరు రివైజ్డ్ పింఛను శ్రీ ఎస్. శివాజీ, రిటైర్డ్ పబ్లిక్ హెల్త్ వర్కర్, PPO No.2956 నకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.F3-103699/2017)

46/190- శ్రీ ఎ.సింహాచలం, రిటైర్డ్ పబ్లిక్ హెల్త్ వర్కర్, PPO No.2965 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారు రివైజ్డ్ పెన్షన్‌ను SA.No.MC/004473/SP/P-2/2017-18, తేది: 08-05-2017 ద్వారా dt.01-07-2015 నుండి రివైజ్డ్ పెన్షన్ నెలకు రూ.19,065/-లు మరియు పదవీ విరమణ పారితోషికము రూ.1,75,725/-లకు మంజూరు చేసియున్నారు.

ది.01-07-2015 నుండి రివైజ్డ్ పింఛను రూ.19,065/-లు (అక్షరాల పంతొమ్మిది వేల అరవై ఐదు రూపాయలు మాత్రమే) పింఛనుదారుడు మరణించిన తేది నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.30-06-2020 వరకు ఏది ముందైతే అంత వరకు తదుపరి ది.01-07-2020 నుండి రూ.11,439/-లు చొప్పున ఒక్కింటికి (అక్షరాల పదకొండు వేల నాలుగు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే) భార్య / భర్త కూడా మరణించిన యెడల అర్హత గల పిల్లలకు / కుమారులకు 25 సంవత్సరములు నిండు వరకు లేదా వివాహము అగు వరకు లేదా జీవన భృతి కలుగు వరకు ఏది ముందైతే అంత వరకు పింఛను సదుపాయములు 50 / 5 / 7 / 8 / 9 ప్రకారము చెల్లించవలెను.

కావున, సదరు రివైజ్డ్ పింఛను శ్రీ ఎ.సింహాచలం, రిటైర్డ్ పబ్లిక్ హెల్త్ వర్కర్, PPO No.2965 గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-113803/2017)

47/191- శ్రీమతి జి.జమలమ్మ, రిటైర్డ్ పబ్లిక్ హెల్త్ వర్కర్, PPO No.2923 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారు రివైజ్డ్ పెన్షన్‌ను SA.No.MC/004402/SP/P-2/2017-18, తేది: 08-05-2017 ద్వారా dt.01-07-2014 నుండి రివైజ్డ్ పెన్షన్ నెలకు రూ.18,550/-లు మరియు పదవీ విరమణ పారితోషికము రూ.1,46,718/-లకు మంజూరు చేసియున్నారు.

ది.01-07-2014 నుండి రివైజ్డ్ పింఛను రూ.18,550/-లు (అక్షరాల పద్దెనిమిది వేల ఐదు వందల యాభై రూపాయలు మాత్రమే) పింఛనుదారుడు మరణించిన తేది నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.30-06-2019 వరకు ఏది ముందైతే అంత వరకు తదుపరి ది.01-07-2019 నుండి రూ.11,130/-లు చొప్పున ఒక్కింటికి (అక్షరాల పదకొండు వేల నూట ముప్పై రూపాయలు మాత్రమే) భార్య / భర్త కూడా మరణించిన యెడల అర్హత గల పిల్లలకు / కుమారులకు 25 సంవత్సరములు నిండు వరకు లేదా వివాహము అగు వరకు లేదా జీవన భృతి కలుగు వరకు ఏది ముందైతే అంత వరకు పింఛను సదుపాయములు 50 / 5 / 7 / 8 / 9 ప్రకారము చెల్లించవలెను.

కావున, సదరు రివైజ్డ్ పింఛను శ్రీమతి జి.జమలమ్మ, రిటైర్డ్ పబ్లిక్ హెల్త్ వర్కర్, PPO No.2923 గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.F3-106219/2017)

48/192- శ్రీమతి జి. లక్ష్మి, రిటైర్డ్ పబ్లిక్ హెల్త్ వర్కర్, PPO No.4002 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారు రివైజ్డ్ పెన్షన్‌ను SA.No.MC/004532/SP/P-2/2017-18, తేది: 08-05-2017 ద్వారా dt.01-07-2015 నుండి రివైజ్డ్ పెన్షన్ నెలకు రూ.19,065/-లు మరియు పదవీ విరమణ పారితోషికము రూ.1,78,678/-లకు మంజూరు చేసియున్నారు.

ది.01-07-2015 నుండి రివైజ్డ్ పింఛను రూ.19,065/-లు (అక్షరాల పంతొమ్మిది వేల అరవై ఐదు రూపాయలు మాత్రమే) పింఛనుదారుడు మరణించిన తేది నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.30-06-2022 వరకు ఏది ముందైతే అంత వరకు తదుపరి ది.01-07-2022 నుండి రూ.11,439/-లు చొప్పున ఒక్కింటికి (అక్షరాల పదకొండు వేల నాలుగు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే) భార్య / భర్త కూడా మరణించిన యెడల అర్హత గల పిల్లలకు కుమారులకు 25 సంవత్సరములు నిండు వరకు లేదా వివాహము అగు వరకు లేదా జీవన భృతి కలుగు వరకు ఏది ముందైతే అంత వరకు పింఛను సదుపాయములు 50 / 5 / 7 / 8 / 9 ప్రకారము చెల్లించవలెను.

కావున, సదరు రివైజ్డ్ పింఛను శ్రీమతి జి.లక్ష్మి, రిటైర్డ్ పబ్లిక్ హెల్త్ వర్కర్, PPO No.4002 గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F3-112621/2017)

49/193- శ్రీ వి. కోటేశ్వర రావు, రిటైర్డ్ పబ్లిక్ హెల్త్ వర్కర్, PPO No.2921 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారు రివైజ్డ్ పెన్షన్‌ను SA.No.MC/004414/P-2/2017-18, తేది: 20-05-2017 ద్వారా dt.01-07-2014 నుండి రివైజ్డ్ పెన్షన్ నెలకు రూ.18,550/-లు మరియు పదవీ విరమణ పారితోషికము రూ.1,46,718/-లకు మంజూరు చేసియున్నారు.

ది.01-07-2014 నుండి రివైజ్డ్ పింఛను రూ.18,550/-లు (అక్షరాల పద్దెనిమిది వేల ఐదు వందల యాభై రూపాయలు మాత్రమే) పింఛనుదారుడు మరణించిన తేది నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.30-06-2019 వరకు ఏది ముందైతే అంత వరకు తదుపరి ది.01-07-2019 నుండి రూ.11,130/-లు చొప్పున ఒక్కింటికి (అక్షరాల పదకొండు వేల నూట ముప్పై రూపాయలు మాత్రమే) భార్య / భర్త కూడా మరణించిన యెడల అర్హత గల పిల్లలకు / కుమారులకు 25 సంవత్సరములు నిండు వరకు లేదా వివాహము అగు వరకు లేదా జీవన భృతి కలుగు వరకు ఏది ముందైతే అంత వరకు పింఛను సదుపాయములు 50 / 5 / 7 / 8 / 9 ప్రకారము చెల్లించవలెను.

కావున, సదరు రివైజ్డ్ పింఛను శ్రీ వి.కోటేశ్వర రావు, రిటైర్డ్ పబ్లిక్ హెల్త్ వర్కర్, PPO No.2921 గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.
(Rc.F3-112852/2017)

50/194- ది.05-12-2014న చనిపోయిన శ్రీ వై.వెంకటేశ్వర రావు, కోడ్ నెం.3313, పబ్లిక్ హెల్త్ వర్కర్ గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ SA.No.MC/004702/FP/P-2/2017-18, dt.08-05-2017 నందు ఈ దిగువ తెలిపిన చనిపోయిన పింఛను లాభములను సదరు పబ్లిక్ హెల్త్ వర్కర్ గారి భార్య శ్రీమతి వై.నాగమణి గారికి నిర్ణయించి పంపినారు.

1) కుటుంబ పింఛను నెలకు రూ.16,610/-లు చొప్పున ది.06-12-2014 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.5,42,685/-లు మూడు సమాన భాగములుగా, (భార్య శ్రీమతి వై.నాగమణి గారికి, కుమారుడు: శ్రీ వై.అరుణ్ కుమార్ మరియు వై.నాగరాజు గారికి)
3) కుటుంబ పింఛను నెలకు రూ.16,610/-లు (అక్షరాల పదహారు వేల ఆరు వందల పది రూపాయలు మాత్రమే) పింఛనుదారుడు మరణించిన తేది నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.04-12-2021 వరకు ఏది ముందైతే అంత వరకు తదుపరి తేది: 05-12-2021 నుండి నెలకు రూ.9,966/-లు చొప్పున ఒక్కింటికి (అక్షరాల తొమ్మిది వేల తొమ్మిది వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే) భార్య / భర్త కూడా మరణించిన యెడల అర్హత గల పిల్లలకు / కుమారులకు 25 సంవత్సరములు నిండు వరకు లేదా వివాహము అగు వరకు లేదా జీవన భృతి కలుగు వరకు ఏది ముందైతే అంత వరకు పింఛను సదుపాయములు 50 / 5 / 7/ 8 / 9 ప్రకారము చెల్లించవలయును.

కావున, సదరు కుటుంబ పింఛను మరియు పదవీ విరమణ పారితోషికములను చనిపోయిన శ్రీ వై.వెంకటేశ్వర రావు, కోడ్ నెం.3313, పబ్లిక్ హెల్త్ వర్కర్ గారి కుటుంబ సభ్యులకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F3-107242/2017)

51/195- ది.01-10-2015 న చనిపోయిన శ్రీ ఎన్.జమలయ్య, కోడ్ నెం.3877, పబ్లిక్ హెల్త్ వర్కర్ గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.Lr.SA.No.MC/004722/FP/P-2/2017-18, dt.30-05-2017 నందు ఈ దిగువ తెలిపిన చనిపోయిన పింఛను లాభములను సదరు పబ్లిక్ హెల్త్ వర్కర్ గారి భార్య శ్రీమతి ఎన్.వెంకట రమణ గారికి నిర్ణయించి పంపినారు.

1) కుటుంబ పింఛను నెలకు రూ.16,610/-లు చొప్పున ది.02-10-2015 నుండి,

2) పదవీ విరమణ పారితోషికము రూ.5,07,052/-లు రెండు సమాన భాగములుగా, (భార్య శ్రీమతి ఎన్.వెంకట రమణ గారికి, కుమారుడు: శ్రీ ఎన్.దుర్గా రావు గారికి)
3) కుటుంబ పింఛను నెలకు రూ.16,610/-లు (అక్షరాల పదహారు వేల ఆరు వందల పది రూపాయలు మాత్రమే) పింఛనుదారుడు మరణించిన తేది నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.30-09-2022 వరకు ఏది ముందైతే అంత వరకు తదుపరి తేది: 01-10-2022 నుండి నెలకు రూ.9,966/-లు చొప్పున ఒక్కింటికి (అక్షరాల తొమ్మిది వేల తొమ్మిది వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే) భార్య / భర్త కూడా మరణించిన యెడల అర్హత గల పిల్లలకు కుమారులకు 25 సంవత్సరములు నిండు వరకు లేదా వివాహము అగు వరకు లేదా జీవన భృతి కలుగు వరకు ఏది ముందైతే అంత వరకు పింఛను సదుపాయములు 50 / 5 / 7/ 8 / 9 ప్రకారము చెల్లించవలయును.

కావున, సదరు కుటుంబ పింఛను మరియు పదవీ విరమణ పారితోషికములను శ్రీ ఎన్.జమలయ్య, కోడ్ నెం.3877, పబ్లిక్ హెల్త్ వర్కర్ గారి కుటుంబ సభ్యులకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.
(Rc.F3-111555/2017)

52/196- ది.30-04-2017న రిటైర్ అయిన శ్రీ ఎస్.వెంకట కృష్ణ, పబ్లిక్ హెల్త్ వర్కర్, కోడ్ నెం.2376 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ SA.No.MC/004724/SP/P-2/2017-18, తేది: 12-06-2017 నందు ఈ దిగువ తెలిపిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.16,610/-లు చొప్పున ది.01-05-2017 నుండి
2) పదవీ విరమణ పారితోషికము రూ.6,48,665/-లు ఒకే మొత్తముగాను,
3) కుటుంబ పింఛను రూ.16,610/-లు (అక్షరాల పదహారు వేల ఆరు వందల పది రూపాయలు మాత్రమే) పింఛనుదారుడు మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.01-04-2022 వరకు ఏది ముందైతే అంత వరకు తదుపరి ది.02-04-2022 నుండి రూ.9,966/-లు చొప్పున ఒక్కింటికి (అక్షరాల తొమ్మిది వేల తొమ్మిది వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే) భార్య / భర్త కూడా మరణించిన యెడల అర్హత గల పిల్లలకు కుమారులకు 25 సంవత్సరములు నిండు వరకు లేదా వివాహము అగు వరకు లేదా జీవన భృతి కలుగు వరకు ఏది ముందైతే అంత వరకు పింఛను సదుపాయములు 50 / 5 / 7 / 8/ 9 ప్రకారము చెల్లించవలెను.

కావున, సదరు పింఛను లాభములు రిటైర్ అయిన శ్రీ ఎస్.వెంకట కృష్ణ, కోడ్ నెం.2376, పబ్లిక్ హెల్త్ వర్కర్ గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.
(Rc.F3-114908/2017)

53/197- ది.30-06-2017న రిటైర్ అవుచున్న శ్రీమతి వి.రాములమ్మ, పబ్లిక్ హెల్త్ వర్కర్, కోడ్ నెం.2258 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ SA.No.MC/004726/SP/P-2/2017-18, తేది: 12-06-2017 నందు ఈ దిగువ తెలిపిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.19,065/-లు చొప్పున ది.01-07-2017 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.7,44,530/-లు ఒకే మొత్తముగాను,
3) కుటుంబ పింఛను రూ.19,065/-లు (అక్షరాల పంతొమ్మిది వేల అరవై ఐదు రూపాయలు మాత్రమే) పింఛనుదారుడు మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.30-06-2022 వరకు ఏది ముందైతే అంత వరకు తదుపరి ది.01-07-2022 నుండి రూ.11,439/-లు చొప్పున ఒక్కింటికి (అక్షరాల పదకొండు వేల నాలుగు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే) భార్య / భర్త కూడా మరణించిన యెడల అర్హత గల పిల్లలకు/ కుమారులకు 25 సంవత్సరములు నిండు వరకు లేదా వివాహము అగు వరకు లేదా జీవన భృతి కలుగు వరకు ఏది ముందైతే అంత వరకు పింఛను సదుపాయములు 50 / 5 / 7 / 8/ 9 ప్రకారము చెల్లించవలెను.

కావున, సదరు పింఛను లాభములు శ్రీమతి వి.రాములమ్మ, పబ్లిక్ హెల్త్ వర్కర్, కోడ్ నెం.2258 గారికి రిటైర్మెంట్ చెందిన తదుపరి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.F3-115470/2017)

54/198- శ్రీమతి కె. పిచ్చమ్మ, రిటైర్ పబ్లిక్ హెల్త్ వర్కర్, PPO No.2942 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారు రివైజ్డ్ పెన్షన్‌ను SA.No.MC/004419/SP/P-2/2017-18, తేది: 08-05-2017 ద్వారా ది.01-07-2014 నుండి రివైజ్డ్ పెన్షన్ నెలకు రూ.18,550/-లు మరియు పదవీ విరమణ పారితోషికము రూ.1,46,718/-లకు మరియు కమ్యూటేషన్ లాభములను మంజూరు చేసియున్నారు.

1) ది.01-07-2014 నుండి రివైజ్డ్ పింఛను రూ.18,550/-లు (అక్షరాల పద్దెనిమిది వేల ఐదు వందల యాభై రూపాయలు మాత్రమే) పింఛనుదారుడు మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.30-06-2019 వరకు ఏది ముందైతే అంత వరకు తదుపరి ది.01-07-2019 నుండి రూ.11,130/-లు చొప్పున ఒక్కింటికి (అక్షరాల పదకొండు వేల నూట ముప్పై రూపాయలు మాత్రమే) భార్య / భర్త కూడా మరణించిన యెడల అర్హత గల పిల్లలకు కుమారులకు 25 సంవత్సరములు నిండు వరకు లేదా వివాహము అగు వరకు లేదా జీవన భృతి కలుగు వరకు ఏది ముందైతే అంత వరకు పింఛను సదుపాయములు 50 / 5 / 7 / 8/ 9 ప్రకారము చెల్లించవలెను.
2) కమ్యూటేషన్ రూ.3,84,659/-లు
3) కమ్యూటేషన్ రికవరీ రూ.7,420/-లు గాను మరియు నెలవారీ పెన్షన్ రూ.11,130/-లుగా నిర్ణయించినారు.

కావున, సదరు రివైజ్డ్ పింఛను మరియు కమ్యూటేషన్ లాభములు శ్రీమతి కె.పిచ్చమ్మ, రిటైర్డ్ పబ్లిక్ హెల్త్ వర్కర్, PPO No.2942 గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.F3-114403/2017)

55/199- శ్రీ డి. సత్యం, రిటైర్డ్ శానిటరీ మేస్త్రి, PPO No.2888 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారు రివైజ్డ్ పెన్షన్‌ను SA.No.MC / 004364 / SP / P-2 / 2017-18, తేది: 08-05-2017 ద్వారా ది.01-07-2014 నుండి రివైజ్డ్ పెన్షన్ నెలకు రూ.18,550/-లు మరియు పదవీ విరమణ పారితోషికము రూ.1,46,718/-లకు మరియు కమ్యూటేషన్ లాభములను మంజూరు చేసియున్నారు.

1) ది.01-07-2014 నుండి రివైజ్డ్ పింఛను రూ.18,550/-లు (అక్షరాల పద్దెనిమిది వేల ఐదు వందల యాభై రూపాయలు మాత్రమే) పింఛనుదారుడు మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.30-06-2019 వరకు ఏది ముందైతే అంత వరకు తదుపరి ది.01-07-2019 నుండి రూ.11,130/-లు చొప్పున ఒక్కింటికి (అక్షరాల పదకొండు వేల నూట ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే) భార్య / భర్త కూడా మరణించిన యెడల అర్హత గల పిల్లలకు / కుమారులకు 25 సంవత్సరములు నిండు వరకు లేదా వివాహము అగు వరకు లేదా జీవన భృతి కలుగు వరకు ఏది ముందైతే అంత వరకు పింఛను సదుపాయములు 50 / 5 / 7 / 8/ 9 ప్రకారము చెల్లించవలెను.
2) కమ్యూటేషన్ రూ.3,84,659/-లు
3) కమ్యూటేషన్ రికవరీ రూ.7,420/-లు గాను మరియు నెలవారీ పెన్షన్ రూ.11,130/-లుగా నిర్ణయించినారు.

కావున, సదరు రివైజ్డ్ పింఛను మరియు కమ్యూటేషన్ లాభములు శ్రీ డి.సత్యం, రిటైర్డ్ శానిటరీ మేస్త్రి, PPO No.2888 నకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.F3-104360/2017)

56/200- ది.30-06-2017న రిటైర్ అవుచున్న శ్రీమతి ఎన్. దుర్గమ్మ, పబ్లిక్ హెల్త్ వర్కర్, కోడ్ నెం.2630 నకు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ SA.No.MC/004714/SP/P-2/2017-18, dt.20-05-2017 నందు ఈ దిగువ తెలిపిన పదవీ విరమణ పించను లాభములను నిర్ణయించి పంపినారు.

1) పదవీ విరమణ పించను నెలకు రూ.20,135/-లు చొప్పున ది.01-07-2017 నుండి
2) పదవీ విరమణ పారితోషికము రూ.7,86,324/-లు ఒకే మొత్తముగాను,

కావున, సదరు పించను లాభములు శ్రీమతి ఎన్. దుర్గమ్మ, పబ్లిక్ హెల్త్ వర్కర్, ది.30-06-2017న రిటైర్మెంట్ చెందిన తదుపరి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-109153/2017)

57/201- ది.30-06-2017న రిటైర్ అచుతున్న శ్రీమతి బి. వెంకటమ్మ, కోడ్ నెం.2478, పబ్లిక్ హెల్త్ వర్కర్ గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ SA.No.MC/004723/SP/P-2/2017-18, dt.30-05-2017 నందు ఈ దిగువ తెలిపిన పదవీ విరమణ పించను లాభములను నిర్ణయించి పంపినారు.

1) పదవీ విరమణ పించను నెలకు రూ.19,065/-లు చొప్పున ది.01-07-2017 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.7,44,530/-లు ఒకే మొత్తముగాను,

కావున, సదరు పించను లాభములు శ్రీమతి బి. వెంకటమ్మ, కోడ్ నెం.2478, పబ్లిక్ హెల్త్ వర్కర్ ది.30-06-2017న రిటైర్మెంట్ చెందిన తదుపరి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.F3-112693/2017)

58/202- ది.30-06-2017న రిటైర్ అవుచున్న శ్రీమతి డి. రత్నాలు, పబ్లిక్ హెల్త్ వర్కర్, కోడ్ నెం.2897 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.MC/004727/SP/P-2/2017-18, dt.12-06-2017 నందు ఈ దిగువ తెలిపిన పదవీ విరమణ పించను లాభములను నిర్ణయించి పంపినారు.

1) పదవీ విరమణ పించను నెలకు రూ.19,065/-లు చొప్పున ది.01-07-2017 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.7,44,530/-లు ఒకే మొత్తముగాను,

కావున, సదరు పించను లాభములు రిటైర్ అవుచున్న శ్రీమతి డి. రత్నాలు, పబ్లిక్ హెల్త్ వర్కర్, కోడ్ నెం.2897 గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-116432/2017)

59/203- ది.30-06-2017న రిటైర్ అవుచున్న శ్రీమతి బి. మరియమ్మ, పబ్లిక్ హెల్త్ వర్కర్, కోడ్ నెం.2242 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ SA.No.MC/004725/SP/P-2/2017-18, dt.12-06-2017 నందు ఈ దిగువ తెలిపిన పదవీ విరమణ పించను లాభములను నిర్ణయించి పంపినారు.

1) పదవీ విరమణ పించను నెలకు రూ.19,065/-లు చొప్పున ది.01-07-2017 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.7,44,530/-లు ఒకే మొత్తముగాను,

కావున, సదరు పింఛను లాభములు శ్రీమతి బి. మరియమ్మ, పబ్లిక్ హెల్త్ వర్కర్ గారికి ది.30-06-2017న రిటైర్మెంట్ చెందిన తదుపరి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.F3-117430/2017)

60/204- ది.30-06-2017న రిటైర్ అవుచున్న శ్రీమతి డి. పోలమ్మ, పబ్లిక్ హెల్త్ వర్కర్, కోడ్ నెం.3049 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ SA.No.MC/004711/SP/P-2/2017-18, dt.20-05-2017 నందు ఈ దిగువ తెలిపిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.20,135/-లు చొప్పున ది.01-07-2017 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.7,86,324/-లు ఒకే మొత్తముగాను,

కావున, సదరు పింఛను లాభములు శ్రీమతి డి.పోలమ్మ, పబ్లిక్ హెల్త్ వర్కర్, కోడ్ నెం.3049 నకు రిటైర్మెంట్ చెందిన తదుపరి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-110061/2017)

61/205- ది.31-07-2017న రిటైర్ అవుతున్న శ్రీమతి ఎ.అనూరాధ, కోడ్ నెం.3947, ANM గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ SA.No.MC/004730/SP/P-2/2016-17, dt.12-06-2017 నందు ఈ దిగువ తెలిపిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.24,935/-లు చొప్పున ది.01-08-2017 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.8,00,000/-లు ఒకే మొత్తముగాను,

కావున, సదరు పింఛను లాభములు రిటైర్ అవుతున్న శ్రీమతి ఎ.అనూరాధ, కోడ్ నెం.3947, ANM గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-119149/2017)

62/206- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్యా మొదలగు పద్దుల యొక్క ది.05-06-2017 నుండి ది.10-06-2017వ తేదీతో ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘము వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపర్చడమైనది.

[Rc.E.O.A No.1/96(B2)]

63/207- విజయవాడ నగరములో పట్టణ పేదరికమును నిర్మూలన నిమిత్తము ఇందిరా క్రాంతి పథము (IKP) అర్బన్ అమలుపరచుటలో భాగముగా స్వయం సహాయక సంఘాలను బలపరచుటకు మరియు ఇతర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమములను అమలుపరచుటకు అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంటు (యు.సి.డి) విభాగము నందు తాత్కాలిక కాంట్రాక్టు పద్దతిలో నెలకు గౌరవ వేతనము ఒక్కొక్కరికి రూ.9,000/-లు చెల్లించు పద్దతిపై 21 మంది కమ్యూనిటీ ఆర్గనైజర్లను, ఒక్కొక్కరికి రూ.10,000/-లు చెల్లించు పద్దతిపై 2 జూనియర్ స్పెషలిస్టులను మరియు రూ.20,000/-లు చెల్లించు పద్దతిపై స్పెషలిస్టు లైవ్‌లీహుడ్‌లను కృష్ణా జిల్లా సమాఖ్య వారు విజయవాడ నగరపాలక సంస్థ నందు పనిచేయుటకు పంపియున్నారు. నగరపాలక సంస్థ నందు ప్రస్తుతము 21 మంది కమ్యూనిటీ ఆర్గనైజర్లు ఒక జూనియర్ స్పెషలిస్టు మరియు ఒక స్పెషలిస్టు పనిచేయుచున్నారు.

స్థాయీ సంఘము వారు తీర్మానము నెం.23/260, తేది: 18.08.2016 ప్రకారము పై తెలిపిన వారి కాంట్రాక్టు కాలము ది.20.04.2016 నుండి ది.19.03.2017 వరకు కాంట్రాక్టు కాలపరిమితి పొడిగింపుకు ఆమోదించియున్నారు. సదరు కమ్యూనిటీ ఆర్గనైజర్ల కాంట్రాక్టు కాలపరిమితి ది.19.03.2017తో ముగిసియున్నది.

సదరు కమ్యూనిటీ ఆర్గనైజర్ల సేవలు క్షేత్ర విభాగములో ఇంకనూ అవసరమై ఉన్నందున వారి సేవలను ఒక రోజు అనగా ది.20.03.2017న నిలుపుదలచేసి ది.21.03.2017 నుండి ది.21.02.2018 వరకు అనగా 11 నెలల కాలముపాటు కాంట్రాక్టు కాలమును ఈ క్రింది చూపిన విధముగా పొడిగించుటకు ప్రతిపాదించడమైనది.

| వరుస నెం. | కమ్యూనిటీ ఆర్గనైజరు పేరు | కాంట్రాక్టు ముగియు తేది | ప్రతిపాదన పొడిగించు కాలము | గౌరవ వేతనము రూ. |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | L. Ravi Kumar | 19-03-2017 | 21-03.2017 to 20.02.2018 | 24,000/- |
| 2 | D. Pavani | 19-03-2017 | 21-03.2017 to 20.02.2018 | 18,000/- |
| 3 | A.V. Naga Suguna | 19-03-2017 | 21-03.2017 to 20.02.2018 | 15,000/- |
| 4 | B. Swathi | 19-03-2017 | 21-03.2017 to 20.02.2018 | 15,000/- |
| 5 | B. Naga Ramya | 19-03-2017 | 21-03.2017 to 20.02.2018 | 15,000/- |
| 6 | B. Subrahmanyam | 19-03-2017 | 21-03.2017 to 20.02.2018 | 15,000/- |
| 7 | Ch. Nagamani | 19-03-2017 | 21-03.2017 to 20.02.2018 | 15,000/- |
| 8 | D. Jyothi | 19-03-2017 | 21-03.2017 to 20.02.2018 | 15,000/- |
| 9 | G.S. Sujatha | 19-03-2017 | 21-03.2017 to 20.02.2018 | 15,000/- |
| 10 | G. Prasad | 19-03-2017 | 21-03.2017 to 20.02.2018 | 15,000/- |
| 11 | J. Sunitha | 19-03-2017 | 21-03.2017 to 20.02.2018 | 15,000/- |
| 12 | K. Babu | 19-03-2017 | 21-03.2017 to 20.02.2018 | 15,000/- |
| 13 | K. Radha Kumari | 19-03-2017 | 21-03.2017 to 20.02.2018 | 15,000/- |
| 14 | K. Srinivasa Rao | 19-03-2017 | 21-03.2017 to 20.02.2018 | 15,000/- |
| 15 | K. Swaroopa Rani | 19-03-2017 | 21-03.2017 to 20.02.2018 | 15,000/- |
| 16 | K. Vijaya Bhavani | 19-03-2017 | 21-03.2017 to 20.02.2018 | 15,000/- |
| 17 | K. Vidya Sagar | 19-03-2017 | 21-03.2017 to 20.02.2018 | 15,000/- |
| 18 | M. Konda Babu | 19-03-2017 | 21-03.2017 to 20.02.2018 | 15,000/- |
| 19 | N.N.V. Kanaka Durga | 19-03-2017 | 21-03.2017 to 20.02.2018 | 15,000/- |
| 20 | P. Naga Lakshmi | 19-03-2017 | 21-03.2017 to 20.02.2018 | 15,000/- |
| 21 | R.D.V. Kishore | 19-03-2017 | 21-03.2017 to 20.02.2018 | 15,000/- |
| 22 | R. Lokeswara Rao | 19-03-2017 | 21-03.2017 to 20.02.2018 | 15,000/- |
| 23 | V. Kiranmai | 19-03-2017 | 01-02-2017 to 31-12-2017 For 11 months | 15,000/- joined duty on 1-2-2017 after suspension |

పై పట్టికలో చూపబడిన వారికి సంబంధించి 11 నెలల జీతముల వివరములు ఈ దిగువ చూపడమైనది.

| | | |
|---|---|---|
| 21 x Rs.15,000/- x 11 | = | Rs. 34,65,000/- |
| 1 x Rs.24,000/- x 11 | = | Rs. 2,64,000/- |
| 1 x Rs.18,000/- x 11 | = | Rs. 1,98,000/- |
| | | Rs.39,27,000/- |

పై తెలిపిన 21 మంది కమ్యూనిటీ ఆర్గనైజర్లను, ఒక జూనియర్ స్పెషలిస్టు మరియు ఒక స్పెషలిస్టు లైవ్‌లీ హుడ్ సేవలను పై సూచించిన కాలములలో ఉపయోగించుకొనుటకుగాను మరియు వారికి 11 నెలల కాలమునకు గౌరవ వేతనము మొత్తము రూ.39,27,000/-లు పైన తెలియచేసిన విధముగా నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి రాజీవ్ సేవా సమాఖ్య ద్వారా చెల్లించుటకును,

మరియు శ్రీమతి వి.కిరణ్మయి, కమ్యూనిటీ ఆర్గనైజర్, కమీషనర్ గారి ది.30-01-2017 నాటి ఉత్తర్వుల ప్రకారము ది.01-02-2017 నుండి విధులలో చేరినారు. శ్రీమతి వి.కిరణ్మయి, కమ్యూనిటీ ఆర్గనైజర్ 29 మరియు 33 వార్డులలో బ్యాంకు రికవరీ మరియు క్యాపిటల్ infusion మొదలగు పనులు నిర్వహించుచున్నారు. వారి సేవలను ది.01-02-2017 నుండి ది.31-12-2017 వరకు 11 నెలల కాలముపాటు ది.01-01-2018 ఒక రోజు నిలుపుదలచేసి మిగిలిన కమ్యూనిటీ ఆర్గనైజర్లతో సమాంతరముగా ది.20-02-2018 వరకు పొడిగించుటకు ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.U2-137143/2009)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

పుర పరిపాలనా శాఖ

| నుండి: | టు: |
|---|---|
| శ్రీమతి ఎ.నాగకుమారి, | గౌరవనీయులైన స్థాయీ సంఘ ఛైర్మన్ |
| సెక్రటరీ ఇన్‌ఛార్జి, | మరియు మేయరు గారికి |
| విజయవాడ నగరపాలక సంస్థ, | మరియు స్థాయీ సంఘ సభ్యులకు, |
| విజయవాడ. | విజయవాడ నగరపాలక సంస్థ, |
| | విజయవాడ. |

తేది: 22-06-2017

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు - స్థాయీ సంఘ సాధారణ సమావేశములు - తీర్మానములు - పంపుట - గురించి.

****

ది.22-06-2017 గురువారం సాయంత్రం గం.4-30 ని.లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ i/c.

నకలు : డిప్యూటీ మేయరు గారికి.
,, : అందరు అధికారులకు.
,, : కమీషనర్ గారి టేబుల్‌నకు.

## ది.22-06-2017 గురువారం సాయంత్రం గం.4-30 ని.లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు

| | |
|---|---|
| 1/145 | ధృవీకరించడమైనది. |
| 2/146 | ఆమోదించడమైనది. |
| 3/147 | ఆమోదించడమైనది. |
| 4/148 | ఆమోదించడమైనది. |
| 5/149 | ఆమోదించడమైనది. |
| 6/150 | ఆమోదించడమైనది. |
| 7/151 నుండి 34/178 వరకు | ఆమోదించడమైనది. |
| 35/179 | ఆమోదించుచూ, "సి" బిల్లుల వివరములు తదుపరి సమావేశమునందు స్థాయీ సంఘము వారికి తెలియపరచ వలసినదిగా కోరడమైనది. |
| **అదనపు అంశములు** | |
| 36/180 | ఆమోదించడమైనది. |
| 37/181 | ఆమోదించడమైనది. |
| 38/182 | ఆమోదించడమైనది. |
| 39/183 | ఆమోదించడమైనది. |
| 40/184 | కాంట్రాక్టు కాలము ది.01-04-2017 నుండి ది.31-03-2018 వరకు పొడిగించుచూ జి.ఓ. నెం.151 ప్రకారము వేతనములు చెల్లించవలసినదిగా కోరుతూ తీర్మానించటమైనది. |

| | |
|---|---|
| 41/185 నుండి 61/205 వరకు | ఆమోదించడమైనది. |
| 62/206 | రికార్డు చేయడమైనది. |
| 63/207 | ఆమోదించడమైనది. |

సం./- కోనేరు శ్రీధర్,
స్థాయీ సంఘ ఛైర్మన్ మరియు మేయరు,
నగరపాలక సంస్థ, విజయవాడ.

// నకలు //

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

ఎజెండాలోని 35/179వ అంశమునకు అనుబంధము:-

| విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యాక్టు లోని సెక్షన్ 193 ననుసరించి ది 15-05-2017 నుండి 20-05-2017 వ తేదితో ముగియు వారాంతపు జమా ఖర్చు వివరములు | | | | | |
|---|---|---|---|---|---|
| వివరములు | ది.15-05-2017 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | ది.20-05-2017 నాటికి అంత్యనిల్వలు |
| | (రూ.) | (రూ.) | (రూ.) | (రూ.) | (రూ.) |
| **1) జనరల్ ఫండ్స్** | | | | | |
| a) జనరల్ ఫండ్స్ - | 60,80,49,790 | 3,24,77,907 | 64,05,27,697 | 2,62,48,253 | 61,42,79,444 |
| b) పి.యఫ్ అక్కౌంటు | 9,78,95,658 | | 9,78,95,658 | | 9,78,95,658 |
| c) ఎస్క్రో అక్కౌంటు - యుబిఐ | 10,806 | | 10,806 | | 10,806 |
| d) ఎస్క్రో అక్కౌంటు - హడ్కో | 4,62,79,237 | | 4,62,79,237 | | 4,62,79,237 |
| 2) 13వ ఆర్థిక సంఘము | 3,53,63,297 | | 3,53,63,297 | | 3,53,63,297 |
| 3) 14వ ఆర్థిక సంఘము | 52,11,62,275 | | 52,11,62,275 | | 52,11,62,275 |
| **4) ఇతరఫండ్లు** | | | | | |
| a) జక్కంపూడి లే అవుట్ | 1,90,021 | | 1,90,021 | | 1,90,021 |
| b) జె.యన్.యన్.యు.ఆర్.యం. | 3,93,60,122 | | 3,93,60,122 | | 3,93,60,122 |
| c) ఎడ్యుకేషన్ ఫండ్స్ | 2,51,28,077 | | 2,51,28,077 | | 2,51,28,077 |
| d) ఐ ఎల్ సి యస్ ఫండ్స్ | 8,50,945 | | 8,50,945 | | 8,50,945 |
| e) యం.పి.గ్రాంట్ ఫండ్స్ | 15,64,237 | | 15,64,237 | | 15,64,237 |
| f) ఎస్.జె.ఎస్.ఆర్.వై. ఫండ్స్ | 2,45,48,313 | | 2,45,48,313 | | 2,45,48,313 |
| g) పావలా వడ్డీ | 1,04,02,425 | | 1,04,02,425 | | 1,04,02,425 |
| h) బాలికా సమృద్ధియోజనా | 67,750 | | 67,750 | | 67,750 |
| i) రాజీవ్ పల్లెబాట | 15,79,405 | | 15,79,405 | | 15,79,405 |
| j) రే | 1,61,88,565 | | 1,61,88,565 | | 1,61,88,565 |
| k) ఎసిడిపి/ఎస్.డి.ఎఫ్ | 72,19,884 | | 72,19,884 | | 72,19,884 |
| l) రోడ్ల గ్రాంట్ | 5,36,51,142 | | 5,36,51,142 | | 5,36,51,142 |
| m) స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ | 1,94,19,249 | | 1,94,19,249 | 27,28,864 | 1,66,90,385 |
| n) లబ్ధిదారుల వాటా (జెఎన్ఎన్యుఆర్యం) | 7,09,53,687 | | 7,09,53,687 | | 7,09,53,687 |
| o) జాతీయ పట్టణ జీవనోపాధి పథకము(NULM) | 1,28,39,013 | | 1,28,39,013 | | 1,28,39,013 |
| p) జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 3,16,809 | | 3,16,809 | | 3,16,809 |

**విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యాక్టు లోని సెక్షన్ 193 ననుసరించి ది 15-05-2017 నుండి 20-05-2017 వ తేదితో ముగియు వారాంతపు జమా ఖర్చు వివరములు**

| వివరములు | 15-05-2017 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | 20-05-2017 నాటికి అంత్యనిల్వలు |
|---|---|---|---|---|---|
| | (రూ.) | (రూ.) | (రూ.) | (రూ.) | (రూ.) |
| q) వృద్ధాప్య ఫించనులు | 51,77,546 | | 51,77,546 | | 51,77,546 |
| r) సోలార్ పవర్ ప్యాక్ | 31,313 | | 31,313 | | 31,313 |
| s) ఉడా కాలనీ పనులు | 12,27,000 | | 12,27,000 | | 12,27,000 |
| t) ఇరిగేషన్ ప్రాజెక్టు | 6,02,14,922 | | 6,02,14,922 | | 6,02,14,922 |
| u) సి.ఆర్.డి.ఎ. ఫండ్స్ | 2,31,76,557 | | 2,31,76,557 | | 2,31,76,557 |
| v) కనకదుర్గా ప్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్టపరిహారము | 86,26,795 | | 86,26,795 | | 86,26,795 |
| w) కనకదుర్గా ప్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్సు మరియు జంక్షన్‌ల అభివృద్ధి నిమిత్తము | 14,27,55,570 | | 14,27,55,570 | | 14,27,55,570 |
| x) యం.పి.కేశినేని నాని ఫండ్స్ | 2,26,933 | | 2,26,933 | | 2,26,933 |
| y) హడ్కో సి.యస్.ఆర్. ఫండ్ | 23,68,878 | | 23,68,878 | | 23,68,878 |
| z) బి.పి.యస్.అక్కౌంట్ | 6,47,31,000 | | 6,47,31,000 | | 6,47,31,000 |
| i) యన్.యు.హెచ్.యం. | 13,05,582 | | 13,05,582 | | 13,05,582 |
| ii) స్వచ్ఛాంధ్ర ఫండ్స్ | 66,767 | | 66,767 | | 66,767 |
| iii) కృష్ణా పుష్కరం- 2016 నిధులు | 37,20,975 | | 37,20,975 | | 37,20,975 |

| ది.15-05-2017 నుండి ది.20-05-2017 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | |
|---|---|
| **జమలు** | మొత్తం రూ. |
| పన్నులు | 1,45,73,946 |
| ఇతర పన్నులు | 1,79,03,961 |
| **మొత్తం రూ.** | **3,24,77,907** |
| **ఖర్చులు** | |
| జీత భత్యములు చెల్లింపులు | 5,57,464 |
| ఎలిమెంటరి / సెకండరీ స్కూల్ కంటింజెంట్ స్టాఫ్ వేతనములు | 3,53,226 |
| డ్వాక్వా మరియు సి.యం.ఇ.వై వర్కర్ల వేతనములు చెల్లింపులు | 2,19,11,093 |
| కోచ్‌ల వేతనములు | 88,000 |
| కాంట్రాక్ట్ వేతనములు | 2,13,684 |
| కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 14,81,292 |
| ఉద్యోగులకు మ్యారేజ్ అడ్వాన్సు | 2,50,000 |
| అక్కౌంట్సు సెక్షన్ 'సీ' బిల్లులు | 18,700 |
| వెహికల్ డిపో 'సీ' బిల్లులు | 13,22,800 |
| సెక్రటరి సెల్ 'సీ' బిల్లులు | 28,001 |
| యింజినీరింగు సెక్షన్ సీ' బిల్లులు | 14,993 |
| పోస్టల్ చార్జీలు | 9,000 |
| **మొత్తము** | **2,62,48,253** |

సం./- వై. సత్యన్నారాయణ,
ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ (FAC),
నగరపాలక సంస్థ, విజయవాడ.

// నకలు //

సెక్రటరీ i/c.,
నగరపాలక సంస్థ, విజయవాడ.

**విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యాక్టు లోని సెక్షన్ 193 ననుసరించి  ది 22-05-2017 నుండి 03-06-2017 వ తేదితో ముగియు వారాంతపు జమా ఖర్చు వివరములు**

| వివరములు | 22-05-2017 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | 03-06-2017 నాటికి అంత్యనిల్వలు |
|---|---|---|---|---|---|
| | (రూ.) | (రూ.) | (రూ.) | (రూ.) | (రూ.) |
| **1) జనరల్ ఫండ్స్** | | | | | |
| a) జనరల్ ఫండ్స్ - 614279444 | 9,57,52,274 | 13,74,45,574 | 23,31,97,848 | 20,16,82,856 | 3,15,14,992 |
| (-) బి.పి ఎస్ మొత్తము 518527170 | | | | | |
| 95752274 | | | | | |
| b) పి.యఫ్ అక్కౌంటు | 9,78,95,658 | | 9,78,95,658 | 1,06,78,117 | 8,72,17,541 |
| c) ఎస్క్రో అక్కౌంటు - యుబిఐ | 10,806 | | 10,806 | | 10,806 |
| d) ఎస్క్రో అక్కౌంటు - హడ్కో | 4,62,79,237 | | 4,62,79,237 | | 4,62,79,237 |
| 2) 13వ ఆర్ధిక సంఘము | 3,53,63,297 | | 3,53,63,297 | | 3,53,63,297 |
| 3) 14వ ఆర్ధిక సంఘము | 52,11,62,275 | | 52,11,62,275 | | 52,11,62,275 |
| **4) ఇతరఫండ్సు** | | | | | |
| a) జక్కంపూడి లే అవుట్ | 1,90,021 | | 1,90,021 | | 1,90,021 |
| b) జె.యన్.యన్.యు.ఆర్.యం. | 3,93,60,122 | | 3,93,60,122 | | 3,93,60,122 |
| c) ఎడ్యుకేషన్ ఫండ్స్ | 2,51,28,077 | | 2,51,28,077 | | 2,51,28,077 |
| d) ఐ ఎల్ సి యస్ ఫండ్స్ | 8,50,945 | | 8,50,945 | | 8,50,945 |
| e) యం.పి.గ్రాంట్ ఫండ్స్ | 15,64,237 | | 15,64,237 | | 15,64,237 |
| f) ఎస్.జె.ఎస్.ఆర్ వై. ఫండ్స్ | 2,45,48,313 | | 2,45,48,313 | | 2,45,48,313 |
| g) పావలా వడ్డీ | 1,04,02,425 | | 1,04,02,425 | | 1,04,02,425 |
| h) బాలికా సమృద్ధియోజనా | 67,750 | | 67,750 | | 67,750 |
| i) రాజీవ్ పల్లెబాట | 15,79,405 | | 15,79,405 | | 15,79,405 |
| j) రే | 1,61,88,565 | | 1,61,88,565 | | 1,61,88,565 |
| k) ఎసిడిపి/ఎస్.డి.ఎఫ్ | 72,19,884 | | 72,19,884 | | 72,19,884 |
| l) రోడ్డు గ్రాంట్ | 5,36,51,142 | | 5,36,51,142 | 31,50,219 | 5,05,00,923 |
| m) స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ | 1,66,90,385 | | 1,66,90,385 | | 1,66,90,385 |
| n) లబ్దిదారుల వాటా (జెఎన్ఎన్యుఆర్యం) | 7,09,53,687 | | 7,09,53,687 | | 7,09,53,687 |
| o) జాతీయ పట్టణ జీవనోపాది పధకము(NULM) | 1,28,39,013 | | 1,28,39,013 | | 1,28,39,013 |
| p) జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 3,16,809 | | 3,16,809 | | 3,16,809 |

| విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యాక్టు లోని సెక్షన్ 193 ననుసరించి  ది 22-05-2017 నుండి 03-06-2017 వ తేదితో ముగియు వారాంతపు జమా ఖర్చు వివరములు | | | | | |
|---|---|---|---|---|---|
| వివరములు | 22-05-2017 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | 03-06-2017 నాటికి అంత్యనిల్వలు |
| | (రూ.) | (రూ.) | (రూ.) | (రూ.) | (రూ.) |
| q) సోలార్ పవర్ ప్యా క్ | 31,313 | | 31,313 | | 31,313 |
| r) ఉడా కాలనీ పనులు | 12,27,000 | | 12,27,000 | | 12,27,000 |
| s) ఇరిగేషన్ ప్రాజెక్టు | 6,02,14,922 | | 6,02,14,922 | 23,75,161 | 5,78,39,761 |
| t) సి.ఆర్.డి.ఎ. ఫండ్స్ | 2,31,76,557 | | 2,31,76,557 | 46,49,004 | 1,85,27,553 |
| u) కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్టపరిహారము | 86,26,795 | | 86,26,795 | | 86,26,795 |
| v) కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్సు మరియు జంక్షన్‌ల అభివృద్ధి నిమిత్తము | 14,27,55,570 | | 14,27,55,570 | | 14,27,55,570 |
| w) యం.పి.కేశినేని నాని ఫండ్స్ | 2,26,933 | | 2,26,933 | 1,85,645 | 41,288 |
| x) హడ్కో సి. యస్.ఆర్. ఫండ్ | 23,68,878 | | 23,68,878 | | 23,68,878 |
| y) బి.పి.యస్.అక్కౌంట్ | 51,85,27,170 | | 51,85,27,170 | | 51,85,27,170 |
| i)  యన్.యు.హెచ్.యం. | 13,05,582 | | 13,05,582 | | 13,05,582 |
| ii) స్వఛ్ఛాంధ్ర ఫండ్స్ | 66,767 | | 66,767 | | 66,767 |
| iii) కృష్ణా పుష్కరం-  2016 నిధులు | 37,20,975 | | 37,20,975 | | 37,20,975 |

| ది. 22-05-2017 నుండి ది. 03-06-2017 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | |
|---|---|
| జమలు | మొత్తం రూ. |
| పన్నులు | 1,48,81,107 |
| ఇతర పన్నులు | 92,64,467 |
| స్టాంపు డ్యూటి, బిల్డింగు ఫీజు, ఆస్థిపన్ను మొదలగునవి | 11,33,00,000 |
| మొత్తం రూ. | **13,74,45,574** |
| | |
| **ఖర్చులు** | |
| జీత భత్యములు చెల్లింపులు | 8,17,38,177 |
| డ్వాక్వా మరియు సి.యం.ఇవై. వర్కర్ల వేతనములు చెల్లింపులు | 2,12,23,250 |
| ఇన్‌కంటాక్స్ చెల్లింపులు | 12,91,709 |
| ఇ ఎస్.ఐ చెల్లింపులు | 40,29,059 |
| ఇ పి.ఎఫ్ చెల్లింపులు | 1,56,89,327 |
| కాంట్రాక్ట్ వేతనములు | 2,32,266 |
| కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 1,01,57,918 |
| యల్.టి.సి.సి ఛార్జీలు చెల్లింపులు | 98,29,515 |
| వ్యాట్ చెల్లింపులు | 4,53,131 |
| లేబర్ సెస్ చెల్లింపులు | 40,405 |
| అక్కౌంట్సు సెక్షన్ 'సీ' బిల్లులు | 2,28,750 |
| విద్యాశాఖ 'సీ' బిల్లులు | 13,48,137 |
| సెక్రటరి 'సీ' బిల్లులు | 3,366 |
| యింజినీరింగు సెక్షన్ సీ' బిల్లులు | 12,50,000 |
| స్పోర్ట్సు సెక్షన్ సీ' బిల్లులు | 3,00,000 |
| టి.ఎ.బిల్లులు | 30,585 |
| టెలిఫోను బిల్లులు | 3,61,059 |
| హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 25,77,356 |
| పెట్రోలు కొనుగోలు | 3,69,274 |
| క్వాలిటీ కంట్రోలు ఛార్జీలు | 14,021 |
| హడ్కోలోను చెల్లింపు | 4,89,04,085 |
| సీనరేజ్ ఛార్జీలు | 11,229 |
| ఎఫ్.ఎస్ డి | 17,880 |
| వాహనముల భీమా రెన్యూవల్ | 11,92,993 |
| బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు | 3,89,364 |
| **మొత్తము =** | **20,16,82,856** |

సం./- ఇ.అశోక్ మౌర్య,
ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ ,
నగరపాలక సంస్థ, విజయవాడ.

// నకలు //

సెక్రటరీ i/c.,
నగరపాలక సంస్థ, విజయవాడ.

ఎజెండాలోని 62/206వ అంశమునకు అనుబంధము:

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యాక్టు లోని సెక్షన్ 193 ననుసరించి ది 05-06-2017 నుండి 10-06-2017 వ తేదితో ముగియు వారాంతపు జమా ఖర్చు వివరములు

| వివరములు | ది.05-06-2017 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | ది.10-06-2017 నాటికి అంత్యనిల్వలు |
|---|---|---|---|---|---|
| | (రూ.) | (రూ.) | (రూ.) | (రూ.) | (రూ.) |
| **1) జనరల్ ఫండ్స్** | | | | | |
| a) జనరల్ ఫండ్స్ - | 3,15,14,992 | 4,27,38,819 | 7,42,53,811 | 1,11,12,264 | 6,31,41,547 |
| b) పి.యఫ్ అక్కౌంటు | 8,72,17,541 | 1,01,47,924 | 9,73,65,465 | | 9,73,65,465 |
| c) ఎస్క్రో అక్కౌంటు - హడ్కో | 4,62,79,237 | | 4,62,79,237 | | 4,62,79,237 |
| 2) 13వ ఆర్ధిక సంఘము | 3,53,63,297 | | 3,53,63,297 | | 3,53,63,297 |
| 3) 14వ ఆర్ధిక సంఘము | 52,11,62,275 | | 52,11,62,275 | | 52,11,62,275 |
| **4) ఇతరఫండ్సు** | | | | | |
| a) జక్కంపూడి లే అవుట్ | 1,90,021 | | 1,90,021 | | 1,90,021 |
| b) జె.యన్.యన్.యు.ఆర్.యం. | 3,93,60,122 | | 3,93,60,122 | | 3,93,60,122 |
| c) యం.పి.గ్రాంట్ ఫండ్స్ | 15,64,237 | | 15,64,237 | | 15,64,237 |
| d) ఎస్.జె.ఎస్.ఆర్ వై. ఫండ్స్ | 2,45,48,313 | | 2,45,48,313 | | 2,45,48,313 |
| e) రే | 1,61,88,565 | | 1,61,88,565 | | 1,61,88,565 |
| f) ఎ సి డి పి/ఎస్.డి.ఎఫ్ | 72,19,884 | | 72,19,884 | | 72,19,884 |
| g) రోడ్డు గ్రాంట్ | 5,05,00,923 | | 5,05,00,923 | | 5,05,00,923 |
| h) స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ | 1,66,90,385 | | 1,66,90,385 | | 1,66,90,385 |
| i) లబ్దిదారుల వాటా (జెఎన్ఎన్‌యుఆర్‌యం) | 7,09,53,687 | | 7,09,53,687 | | 7,09,53,687 |
| j) జాతీయపట్టణ జీవనోపాది పధకము(NULM) | 1,28,39,013 | | 1,28,39,013 | | 1,28,39,013 |
| k) జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 3,16,809 | | 3,16,809 | | 3,16,809 |

| విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యాక్టు లోని సెక్షన్ 193 ననుసరించి  ది 05-06-2017 నుండి 10-06-2017 వ తేదితో ముగియు వారాంతపు జమా ఖర్చు వివరములు | | | | | |
|---|---|---|---|---|---|
| వివరములు | 05-06-2017 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | 10-06-2017 నాటికి అంత్యనిల్వలు |
| | (రూ.) | (రూ.) | (రూ.) | (రూ.) | (రూ.) |
| l) సోలార్ పవర్ ప్యా క్ | 31,313 | | 31,313 | | 31,313 |
| m) ఉడా కాలనీ పనులు | 12,27,000 | | 12,27,000 | | 12,27,000 |
| n) ఇరిగేషన్ ప్రాజెక్టు | 5,78,39,761 | | 5,78,39,761 | | 5,78,39,761 |
| o) సి.ఆర్.డి.ఎ. ఫండ్స్ | 1,85,27,553 | | 1,85,27,553 | | 1,85,27,553 |
| p) కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్టపరిహారము | 86,26,795 | | 86,26,795 | | 86,26,795 |
| q) కనకదుర్గా  ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్‌ల అభివృద్ధి నిమిత్తము | 14,27,55,570 | | 14,27,55,570 | | 14,27,55,570 |
| r) యం.పి.కేశినేని నాని ఫండ్స్ | 41,288 | 49,19,925 | 49,61,213 | 1,41,699 | 48,19,514 |
| s) హడ్కో సి. యస్.ఆర్. ఫండ్ | 23,68,878 | | 23,68,878 | | 23,68,878 |
| t) బి.పి.యస్.అక్కౌంట్ | 51,85,27,170 | | 51,85,27,170 | | 51,85,27,170 |
| u)  యన్.యు.హెచ్.యం. | 13,05,582 | | 13,05,582 | | 13,05,582 |
| v స్వఛ్చాంధ్ర ఫండ్స్ | 66,767 | 1,53,35,980 | 1,54,02,747 | | 1,54,02,747 |
| w) కృష్ణా పుష్కరం-  2016 నిధులు | 37,20,975 | | 37,20,975 | | 37,20,975 |

| di. 05-06-2017 నుండి ది. 10-06-2017 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | |
|---|---|
| **జమలు** | **మొత్తం రూ.** |
| పన్నులు | 3,94,38,647 |
| ఇతర పన్నులు | 33,00,172 |
| **మొత్తం రూ.** | **4,27,38,819** |
| **ఖర్చులు** | |
| జీత భత్యములు చెల్లింపులు | 11,48,777 |
| గౌరవనీయ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పోరేటర్లు మరియు కో-ఆప్టెడ్ మెంబర్ల గౌరవ వేతనములు మరియు కన్వేయన్స్ ఎలవెన్స్ | 4,00,297 |
| కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 2,10,439 |
| కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 69,981 |
| అకౌంట్స్ సెక్షన్ 'సీ' బిల్లులు | 56,799 |
| వెహికల్ డిపో 'సీ' బిల్లులు | 9,93,459 |
| ఇంజినీరింగు సెక్షన్ సీ' బిల్లులు | 20,10,000 |
| హార్టికల్చర్ సెక్షన్ 'సీ' బిల్లులు | 8,000 |
| పి.ఆర్.ఓ సెక్షన్ 'సీ' బిల్లులు | 6,154 |
| టి.ఎ.బిల్లులు | 88,568 |
| హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 27,59,878 |
| స్టేషనరి మరియు ప్రింటింగు | 10,000 |
| లీగల్ ఛార్జీలు | 14,764 |
| యల్ టి.సి.సి బిల్లుల చెల్లింపులు | 33,35,148 |
| **మొత్తం రూ.** | **1,11,12,264** |

సం./- ఇ.అశోక్ మౌర్య,
ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్,
నగరపాలక సంస్థ, విజయవాడ.

// నకలు //

సెక్రటరీ i/c.,
నగరపాలక సంస్థ, విజయవాడ.